మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



## మహర్షి భగీరథకు విశిష్ట స్థానం

**భగీరథ మహాపురుషుడు**
**మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**
**విప్ యెన్నంతో కలిసి గ్రీన్ బెల్ట్‌లో ఘన నివాళి**



మహర్షి భగీరథ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్23 ప్రభాతవార్త:** వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహర్షి భగీరథ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి గురువారం పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ వద్ద ఉన్న భగీరథ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌మాట్లాడుతూ భగీరథ మహర్షి ఒక గొప్ప తపస్వి అని అన్నారు. వారు చేసిన తపస్సుకు ప్రసన్నమై శివ పరమాత్ముడు గంగాదేవిని భూమికి పంపించాడనీ, అందుకే మనము గంగానదిని భగీరథి అని కూడా పిలుస్తామని అన్నారు. భగీరథ మహర్షి గంగానదిని భూమికి తీసుకువచ్చి మానవాళి పాపాలను పోగొట్టేందుకు చేసిన కఠోర తపస్సు భారతీయ సంస్కృతిలో విశిష్ట స్థానాన్ని కలిగి ఉందని తెలిపారు. ఆయన చూపిన దీక్ష, సంకల్పం, నిస్వార్థ సేవా భావం నేటికీ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న అసమానతలు,అన్యాయాలను తొలగించేందుకు భగీరథ మహర్షి అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందని ఆమె పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత ఆయన జీవితం నుండి స్ఫూర్తి పొందాలని సూచించారు. ఆ మహాపురుషుని జయంతి సందర్భంగా శ్రద్ధాంజలిఘటిస్తున్నందుకు ఎంతో సంతోషమని కలెక్టర్ అన్నారు. ప్రజలందరికీ భగీరథ మహర్షి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుమ్మాల మమతా, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి ఇందిరా, స్థానిక ప్రజాప్రతినిధులు, బిసి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బడికి బై బై...

- పుస్తకాలకు విరామం
- నేటి నుండి పాఠశాలలకు సెలవులు
- ఆనందోత్సవంలో విద్యార్థులు
- జూన్ 12 నుండి పాఠశాలలు పునః ప్రారంభం
- సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు : ఎంఈఓ

**నర్వ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** ఇన్నాళ్లు పుస్తకాలతో కుస్తీ పట్టిన విద్యార్థులు బడికి బైబై పలికారు. పెరుగుతున్న ఎండల నేపథ్యంలో ప్రభుత్వం శనివారం నుంచి వేసవి సెలవులను ప్రకటించింది.దీంతో 2025, 26 విద్యా సంవత్సరం నేటితో ముగిసింది.ఏప్రిల్ 24 నుండి జూన్ నెల 11వరకు పాఠశాలలకు ప్రభుత్వం సెలవులను ప్రకటించగా జూన్ 12 నుంచి పాఠశాలలు పున ప్రారంభం కానున్నాయి.సంవత్సరం నుండి ప్రతిరోజు పాఠశాలలకు వెళ్లి చదువుకునే విద్యార్థులు వేసవి సెలవులు ప్రకటించడంతో ఒక్కసారిగా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు మండలంలోని పాఠశాలలో ఏయాజమాన్యమైన సెలవుల లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎంఈఓ బి.రాం రెడ్డి తెలిపారు. విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ ఒకటో తరగతి నుండి ఐదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ పరీక్షలలో అర్హత సాధించిన విద్యార్థులకు పాఠశా ల ప్రధానో పాధ్యాయులు మల్లేష్ ప్రోగ్రెస్ రికార్డులను అందజేశారు. ఈ ప్రోగ్రెస్ కార్డు లో పాఠశాల ప్రారంభం తేదీ నుండి ముగింపు వరకు పని దినాలు, విద్యార్థులు,విద్యార్థులకు సంబంధించిన మార్పులు వివరాలు ఉంటాయి. విద్యార్థుల సామర్థ్యాలనుబట్టి గ్రేడ్లనుఉపాధ్యాయుల నిర్ణయించి తల్లిదండ్రులకు పంపడం జరుగుతుంది.విద్యార్థులు ఎవరు కూడా ఎండలో బయటకురాకుండా ఇళ్లలోనే ఉండిపై చదువులకొరకు దృష్టి పెట్టాలన్నారు.

## బస్ డిపో వద్ద భద్రత పరిస్థితిని పరిశీలించిన జిల్లా ఎస్పీ



బస్‌డిపో వద్ద పరిస్థితిని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

**నారాయణపేట, ఏప్రిల్23 ప్రభాతవార్త:** టీజీఎస్ ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో నారాయణపేట పట్టణంలోని ఆర్టీసీ బస్ డిపోను జిల్లా ఎస్పీ డా.వినీత్ క్షేత్రస్థాయిలో సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ లావణ్యతో మాట్లాడి బస్సుల రాక పోకలు, ప్రస్తుత పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. బందోబస్తులో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. సమ్మె కారణంగా విధులకు హాజరయ్యే డ్రైవర్లు, సిబ్బంది భయపడాల్సిన అవసరం లేదని, వారికి పూర్తి స్థాయి పోలీసు రక్షణ కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ప్రజా రవాణా వ్యవస్థకు ఆటంకం కలిగించే చర్యలు, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే ప్రయత్నాలు సహించబోమని స్పష్టంచేశారు. చట్టాన్ని అతిక్రమించే వారిపైకఠిన చర్యలుతీసుకోవాలని అధికారులకు సూచిం చారు. జిల్లాలోని రెండుడిపోలలో పరిస్థితి శాంతియుతంగా కొనసాగుతోందని, ఉద్యోగులు భయపడకుండా విధులకు హాజరు కావాలని కోరారు. ప్రయాణికులకుఎలాంటి ఇబ్బంది కలగకుండా రవాణా సేవలు కొనసా గించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ ఎస్ఐ నరేష్,ఎస్ఐలు వెంకటేశ్వర్లు,రాజుతదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి ప్రతిభ కళాశాల తోడ్పాటు

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- రూపాయలు లక్ష చెక్కు అందజేసిన కళాశాల యాజమాన్యం

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌లో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి చేస్తున్న కృషినిఅభినందిస్తూ ప్రతిభాజూనియర్ కళాశాల యాజమాన్యం ముందుకు వచ్చి తమ వంతు సహకారాన్ని ప్రకటించింది. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం లక్ష రూపాయల చెక్కును క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి విద్య అత్యంత కీలకమని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడిఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తూ అవసరమైన మౌలిక వసతులు, సాంకేతిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా ముందుకు వచ్చి విద్యాభివృద్ధికి సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు. కళాశాల ప్రతినిధులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే చేపడుతున్న విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలు యువతకు ప్రేరణగా నిలుస్తున్నాయని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలకు తమసహకారం కొనసాగిస్తామని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తు బలోపేతం కావాలంటే సమిష్టి కృషి అవసరమని వారు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, కళాశాల యాజమాన్యం సభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, అలాగే ప్రిన్సిపాల్స్ వెంకట్‌రెడ్డి, వెంకటరామయ్య, శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న కళాశాల యాజమాన్యం

# ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

◆ నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ కమిటీ దిశా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దిశా కమిటీ చైర్మన్, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి, కో చైర్మన్ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ మల్లురవి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందని,ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని శాఖల వారీగా సమీక్షించిన ఎంపీ, అధికారులుతమ పరిధిలోని పథకాలను ప్రజలకుచేరవేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని విద్యా,వైద్య, రహదారులు భవనాలు,సంక్షేమ శాఖలు, పౌరసరఫరాల, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల పరిధిలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.విద్యుత్ శాఖ అధికారులు పీఎం సూర్యఘర్ అనే పథకానికి సంబంధించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. తద్వారా ప్రజలు దానిని వినియోగించుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులను ఆదా చేసుకోగలరని తెలిపారు. పశుసంవర్ధక శాఖ పరిధిలో జీవాలకు సకాలంలో టీకాలు వేసి రైతులకు సహకరించాలని సూచించారు. హౌసింగ్ శాఖకు సంబంధించి జిల్లాలు మొత్తం 6,203 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, వాటిలో కేవలం 4864 ఇండ్లు మాత్రమే గ్రౌండింగ్ అయ్యాయని, మిగతా 1340 ఇండ్లను వేగంగా గ్రౌండింగ్ చేసి నిర్మాణాలు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారికి ఆదేశించారు. ఇండ్లు మంజూరు అయిన తర్వాత కూడా లబ్ధిదారులు నిర్మాణం ప్రారంభించుకోక పోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక కారణాలవల్ల ఇండ్ల నిర్మాణం చేసుకోలేని వారు ఉంటే వారికి స్వయం సహాయక బృందాల ద్వారా రుణాలు ఇప్పించాలని సూచించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి విద్యార్థులకు స్కాలర్షిప్లు పెండింగ్ లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఏమైనా పెండింగ్ ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎంపీ సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. అన్ని సంక్షేమ శాఖల వసతి గృహాల్లో ఖాళీ సీట్లు ఉంటే పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి రూ. 13 కోట్లతో మొత్తం 199 సీసీ రోడ్లు మంజూరు కాగా వాటిల్లో ఇంకా 25 సిసి రోడ్ల నిర్మాణం పెండింగ్లో ఉందని వాటిని వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ భవనాలకు సంబంధించి మొత్తం 268 గ్రామపంచాయతీలకుగాను 158 గ్రామపంచాయతీలకు ఇప్పటికేభవనాలు ఉన్నాయని,మిగతా వాటిలో కొన్ని పురోగతిలో ఉన్నాయని, ఇంకా 29 గ్రామపంచాయతీలకు భవనాలు లేవని వాటిని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలకు సకాలంలో డబ్బులు అందేలా చూడాలని ఆదేశించారు. బ్యాంకర్లు ప్రజలకు ఉపాధి కల్పించే ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం, ఎంఎస్ఎంఈలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి బ్యాంకు పరిధిలో ఎంఎస్ఎంఈ, ముద్ర, పీఎం విశ్వకర్మ పథకాల పరంగా లబ్ధిదారులకు వేగంగా రుణాలను మంజూరు చేసి ఉపాధికి సహకరించాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి శాంక్షన్ అయ్యి బ్యాంకుల దగ్గర పెండింగ్ ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలని తెలియజేశారు. బ్యాంకర్లు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద సమాజానికి తమ వంతు సహకారాన్ని సహాయాన్ని అందజేయాలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సిటీ స్కాన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లను కూడా వారు సామాజిక బాధ్యతగా నిర్మించడం జరిగిందని తెలిపారు. ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ పంచాయతీ భవనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

-మిగతా4లో..



దిశా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మల్లు రవి, చిత్రంలో ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి



సమావేశానికి హాజరైన వివిధ శాఖల అధికారులు

# విద్యాభివృద్ధికి తల్లిదండ్రుల పాత్ర కీలకం

◆ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**బిజినేపల్లి ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంత ముఖ్యమో, తల్లిదండ్రుల పాత్ర కూడా అంతే కీలకమం అని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు . ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలోని పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రగతి, పాఠశాల అభివృద్ధి, తల్లిదండ్రుల బాధ్యతలపై కలెక్టర్ అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో నేర్చుకునే విద్యతో పాటు ఇంటి వద్ద తల్లిదండ్రుల ప్రోత్సాహం, పర్యవేక్షణ ఎంతో అవసరమని, ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే కుటుంబం పాఠశాల మధ్య సమన్వయం అవసరమని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ పలు వినూత్న కార్యక్రమాలుఅమలు చేస్తోందని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆధునిక డిజిటల్ విద్యా వనరుల ఏర్పాటు, ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాల నిర్వహణ ద్వారా విద్యా నాణ్యతను మెరుగుపరచడానికి కృషి జరుగుతోందని వివరించారు. జిల్లాలో విద్యార్థుల హాజరు శాతం పెంపు, మధ్యలో చదువు మానేసే వారి సంఖ్య తగ్గింపు, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు అనేక చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.తల్లిదండ్రులు తమ పిల్లల విద్యపై మరింత శ్రద్ధ వహించాలని, వారిని క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని, ఇంటి వద్ద చదువుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం ద్వారా పిల్లల అభ్యాసంలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని, విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను ఉపాధ్యాయులతో చర్చించి వెంటనే పరిష్కారం కనుగొనాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, మధ్యాహ్న భోజన పథకం వంటి సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు.ఈ పథకాలు విద్యార్థుల చదువుకు ప్రోత్సాహకరంగా నిలుస్తున్నాయని తెలిపారు.పాఠశాలలో ఇటీవల గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు,ఉపాధ్యాయులు,స్థానిక ప్రజాప్రతినిధులు తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ పాఠశాల అభివృద్ధికి అవసరమైన సూచనలు చేశారు.సంక్షేమ వారోత్సవాల ద్వారా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువవుతూ, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించే దిశగా కృషి చేస్తోందని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోనాసి రామకృష్ణ,మండల విద్యాధికారి తిరుపతయ్య ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాజా మైనోద్దీన్ ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులుతదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేస్తున్న కలెక్టర్

## జిల్లాలో లింగ నిర్ధారణ చట్టంపై కఠిన నిబంధనలు అమలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** లింగ నిర్ధారణ చట్టం (పీసీపీఎన్‌డీపీ చట్టం) నిబంధనల అమలులో ఎలాంటి రాజీ ఉండదని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్‌బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో కొత్తగా ఏర్పాటవుతున్న క్లినిక్లు, ఆసుపత్రులు మరియు స్కానింగ్ సెంటర్లకు అనుమతులు పూర్తిగా చట్టబద్ధ నిబంధనల ప్రకారమే మంజూరు చేయనున్నట్లు,గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి బహుళ సభ్యుల అనుకూల అధికారి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15 ఆసుపత్రులు మరియు 3స్కానింగ్ సెంటర్ల అనుమతి దరఖాస్తుల అనుమతులపై చర్చించారు. సమావేశంలో ప్రతి దరఖాస్తును విడివిడిగా పరిశీలిస్తూ, సంబంధిత కేంద్రాలు చట్టపరమైన ప్రమాణాలను పాటిస్తున్నాయా లేదా అనే అంశంపై కమిటీ సభ్యులు సమీక్ష నిర్వహించారు. మౌలిక సదుపాయాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, వైద్యుల అర్హతలు, అలాగే స్కానింగ్ యంత్రాల వినియోగానికి సంబంధించిన అనుమతులు వంటి అంశాలను కమిటీ సభ్యులు డిఎంహెచ్ఓ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ సమాజంలో బాలికలపై వివక్షను నివారించడమే ఈ చట్టం ప్రధాన లక్ష్యమని నాగర్‌కర్నూలు జిల్లాలో బాలికల నిష్పత్తి కొన్ని మండలాల్లో తక్కువగా ఉందని గుర్తు చేశారు. కనుక లింగ నిర్ధారణకు సంబంధించిన ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలనుసహించబోమని, అన్ని వైద్య కేంద్రాలు తప్పనిసరిగా ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని కలెక్టర్ సూచించారు. అనుమతుల మంజూరులో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు నిబంధనలు పూర్తిచేసినదరఖాస్తుదారులకే అనుమతులు మంజూరు చేయబడతాయని, లోపాలు ఉన్న దరఖాస్తులను తిరస్కరించడం లేదా సవరణలకు పంపించడం జరుగుతుందని, వచ్చిన 15 ప్రైవేట్ క్లినిక్, మూడు స్కానింగ్

-మిగతా4లో..

# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

◆ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
◆ రూ.1089.9 లక్షలతో 4 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణ పనులకు శంకుస్థాపన
◆ పాల్గొన్న మేయర్, డిప్యూటీ మేయర్, ముడా చైర్మన్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడానికి సమగ్ర ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. యుఐడిఎఫ్ పథకం కింద తాగునీటి సరఫరా అభివృద్ధి కోసం ప్రతిపాదించిన ప్రధాన పైప్‌లైన్లు నీటి నిల్వ ట్యాంకులు" నిర్మాణంలో భాగంగా ఈ రోజు మహబూబ్‌నగర్ నగరంలోని పలు డివిజన్లలో మొత్తం 4 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణపు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఇప్పటికే మరో 4 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణాలకు నగరంలోని వీరన్న పేట, భగీరథ కాలనీ, హనుమాన్ పురలలో శంకుస్థాపన జరగగా, ఇంకా 6 ప్రాంతాల్లో ట్యాంకుల నిర్మాణాలకు శంకుస్థాపన చేయాల్సి ఉంది. మొత్తం 14 ప్రాంతాల్లో ఈ ట్యాంకులను నిర్మించే ప్రణాళిక అమల్లో ఉందని ఆయన తెలిపారు. ఈ రోజు ..1089.9 లక్షల వ్యయంతో చేపడుతున్న ఈ 4 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత నగరంలో తాగునీటి సరఫరా గణనీయంగా మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈట్యాంకుల మొత్తంనిల్వ సామర్థ్యం5200 కిలో లీటర్లుగా ఉంటుందన్నారు. ఈ రోజు నగరంలో శంకుస్థాపన చేసిన ఓవర్ హెడ్ ట్యాంకుల వివరాలు డివిజన్ నెం.3లోని తిరుమల హిల్స్,ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో 500 కిలో లీటర్ల సామర్థ్యంతో ..138.07 లక్షల వ్యయంతో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం చేపడుతున్నారు.డివిజన్ నెం.6లో శంభ శివాలయం సమీపంలో 2000 కిలో లీటర్ల సామర్థ్యంతో ..382.59 లక్షల వ్యయంతో నిర్మాణం జరగనుంది. డివిజన్ నెం. 22లో పద్మావతి కాలనీలో 1200కిలో లీటర్ల సామర్థ్యంతో 258.37 లక్షల వ్యయంతో ట్యాంకు నిర్మిస్తున్నారు. డివిజన్ నెం.45లో 1500కిలో లీటర్ల సామర్థ్యంతో 310.85 లక్షల వ్యయంతో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబ్‌నగర్ ప్రజల తాగునీటి అవసరాలను దీర్ఘకాలికంగా తీర్చేందుకు 2047 వరకు పెరుగనున్న జనాభాను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. నగరంలో 14 ప్రాంతాల్లో ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మించడం ద్వారా నీటి సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయనున్నట్లుఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నగరమేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కార్పొరేటర్లు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

## నీటి బకెట్‌లో పడి చిన్నారి మృతి

**లింగాల,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** తల్లితో కలిసి బోసినవ్వుల్తో ఇంట్లో గెంతులేస్తూ సందడి చేసిన చిన్నారి ఆడుకుంటూ వెళ్లి నీటి బకెట్ లో పడి మృతి చెందిన విషాద సంఘటన మండల పరిధిలోని అప్పాయిపల్లిలో జరిగింది. వివరాలలోకి వెళ్లితే అప్పాయిపల్లి గ్రామానికి చెందిన చింతకుంట మల్లేష్, విజయ దంపతులకు మీనాక్షి(2) అనే కూతురుంది. గురువారం మధ్యాహ్నం తల్లి విజయ చిన్నారి మీనాక్షికి స్నానం చేయించేందుకు బాత్రూమ్‌లో బకెట్‌లో నీరు నింపి, సబ్బు తీసుకురావడానికి షాప్‌కు వెళ్లింది. తల్లిని వెతుక్కుంటూ బాత్రూం వద్దకు వెళ్లిన మీనాక్షి నీటి బకెట్లో పడి ఊపిరాడక మృతి చెందింది. షాపు నుండి తిరిగి వచ్చిన తల్లి ఇంట్లో వెతుక్కుంటూ బాత్రూం వద్దకు వెళ్లగా చిన్నారి మీనాక్షి బకెట్‌లో పడిపోయి కాలుపైకి కనిపిస్తూ విగతజీవిగా కనిపించడంతో తల్లి వెంటనే బయటకు తీసింది. అయితే అప్పటికే చిన్నారి ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ విషాదం కుటుంబాన్ని తీవ్రంగా కుదిపేసింది. ఆనందంగాఉండాల్సిన ఇల్లుఒక్కసారిగా విషాదంలో మునిగిపోయింది.

## కరెంటు షాక్‌తో విద్యుత్ ఉద్యోగి మృతి

**అయిజ ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్న తాండ్రపాడు గ్రామంలో గురువారం విషాదం చోటు చేసుకుంది. రెండు రోజుల క్రితం కురిసిన గాలి వానకు గ్రామ శివారులో పలు విద్యుత్ స్తంభాలు విరిగిపడడంతో వాటిని మరమ్మత్తు చేసేందుకు విద్యుత్ ఉద్యోగులు చర్యలు చేపట్టారు.ఇందులో భాగంగానే గ్రామ శివారులోని చెరువు వద్ద విద్యుత్తు లైన్ సరి చేస్తున్న క్రమంలో షార్ట్ సర్క్యూట్ సంభవించింది. దీంతో విద్యుత్ శాఖలోపని చేస్తున్న ఆర్టిజన్ కార్మికుడు శ్రవణ్‌కుమార్ (35) షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరికి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల గాయాలు కాగా వారిని కర్నూలు ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో విషాదం నెలకొంది. విషయం తెలుసుకున్న అయిజ ఎస్సై కేటీ మల్లేష్ సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుడి సొంత గ్రామం మేడికొండ అని స్థానికులు తెలిపారు. మృతుడికి భార్య ఉంది. అతడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించాలని గ్రామస్తులు అంటున్నారు.

## 100 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**బిజినేపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** లట్టుపల్లి గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన 100 క్వింటాల రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారు. గ్రామస్తుల సమాచారం మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ, హేమ్లా నాయక్ స్థానిక ఎస్సై కె. శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పరిశీలించారు. 50 కిలోల 202 బస్తాలు మొత్తం 100 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లుగా గుర్తించారు. బియ్యం నిల్వ ఉన్న గదిని సీజ్ చేయడంతో పాటు,అనుమానం వ్యక్తం చేస్తున్న రేషన్ దుకాణాన్ని అధికారులు సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాలరాజ్ గ్రామస్తులు పాల్గొన్నారు. 23ఎంబిఎన్ఆర్ 62: రేషన్ బియ్యాన్ని పరిశీలిస్తున్న అధికారులు

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**కెటిదొడ్డి ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన కొండన్న అతని భార్య శకుంతల (24) కొండాపురం, గ్రామం నుంచి ఇద్దరు కలిసి బుధవారం రోజు సాయంత్రం సుమారు 06:30 గంటల సమయంలో ద్విచక్ర వాహనం యొక్క నెంబర్ టీఎస్06 ఈపి0228 పై శకుంతల వెనకాల కూర్చొని కట్టెలు మీద పెట్టుకొని వాళ్ల పొలం దగ్గర నుండి కొండాపురం కి వస్తుండగా మార్గమధ్యలో కొండాపూర్ గేట్ దగ్గర తన మీద ఉన్న కట్టెలు చెట్టు కొమ్మలకు తాకి రోడ్డుపై పడిపోవడంతో శకుంతల తలకు బలమైన గాయం కావడంతో గద్వాల్ ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మరణించింది. మృతురాలి తండ్రి గర్క నర్సింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చెయ్యడమైనదని మండల ఎస్సై పి.శ్రీనివాసులు తెలిపారు.

## మహిళ మృతి

**మద్దూరు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** మద్దూరు మండలం ఎర్రగుంట తండాకు చెందిన సభావత్ కవిత (30) అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. కుటుంబ సభ్యుల సమాచారం ప్రకారం కవితను ఆమె భర్త సభావత్ వస్య నాయక్ (32) అనుమానంతో తరచూ వేధిస్తూ, దాడులకు పాల్పడేవాడని ఆరోపణలు ఉన్నాయి.ఈ క్రమంలో బుధవారం రాత్రి కవిత తన నివాసంలో మృతిచెందగా, విషయం తెలుసుకున్న ఆమె తండ్రి అక్కడికి చేరుకుని మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నారాయణ పేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన అనంతరం పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.మృతురాలికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

# సొంతింటి సంతోషం

## రాయికోడ్‌లో ఇందిరమ్మ ఇళ్ళు గృహ ప్రవేశం

**నర్వ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** నర్వ మండలం రాయికోడ్ గ్రామంలో నిర్వహించినా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవంలో నర్వ ఎంపీడీఓ శ్రీనివాసులు,తహసీల్దార్ మల్లారెడ్డి, ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డి.కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఎద్దుల గేరి లక్ష్మమ్మ నర్సింహులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇంటిని గ్రామ సర్పంచు పుల్లరి శశికళ రవి,ఉపసర్పంచ్ మ్యాతరి గోపాల్,మండల అధికారులు, మండల నాయకులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఇంటి లబ్ధిదారులకు అధికారులు శుభాకాంక్షలు చెప్పి శాలువాతో సన్మానించారు. యం.నారాయణ రెడ్డి, ఆంజనేయులు గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు శరణప్ప, వివేక వర్ధన్ రెడ్డి,రామ కృష్ణ, నరసింహా, కురుమూర్తి, పీ.పరుశురాం రెడ్డి, పంచాయతి కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


ఇందిరమ్మ ఇంటిని ప్రారంభిస్తున్న దృశ్యం

# ఘనంగా యువనేత జన్మదిన వేడుకలు

**నవాబుపేట,ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** జడ్చర్ల నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడు అభిమన్యు రెడ్డి జన్మదిన వేడుకలను పర్వతాపూర్ మైసమ్మ ఆలయ ప్రాంగణంలో ఘనంగా జరుపుకున్నారు. జన్మదిన వేడుకలకు రాజాపూర్,బాలానగర్, నవాబుపేట మండలం టిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చించోడు అభిమన్యు రెడ్డికి మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం అభిమన్యురెడ్డి మైసమ్మ ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం గజమాలతో స్వాగతం పలికి, జన్మదిన కేకు కట్ చేశారు. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి కేక్ కట్ చేసి యువనేత అభిమన్యు రెడ్డికి కేకు తినిపించారు. అనంతరం నవాబుపేట మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మాడిమోని నర్సింలు, మాజీ ఎంపీపీ అనంతయ్య, మండే శీను చందర్ నాయక్, సేమియా నాయక్, రుద్రారం రవీందర్, పలు గ్రామాల టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


బీఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడు అభిమన్యు రెడ్డి జన్మదిన వేడుకలలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, పార్టీ నాయకులు

# దరఖాస్తుల ఆహ్వానం

## బెస్ట్ అవైలబుల్ 2026,27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు

**మహబూబ్‌నగర్,ఏప్రిల్23,ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన అర్హులైన గిరిజన బాలబాలికల నుండి 2026,27విద్యాసంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కూల్‌పథకం క్రింద 3వ, 5వ, 8వ తరగతులలో ప్రవేశముల కొరకు గిరిజన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లాగిరిజన అభివృద్ధి అధికారి చత్రూనాయక్ తెలిపారు.జిల్లాలో ఈ పథకము క్రింద మొత్తము (35)సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆసక్తి గల విద్యార్థులు మే 7వ తేదీలోగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం, రూము నంబర్.123, మొదటి అంతస్తు, జిల్లా కలెక్టర్ కార్యాలయముల సముదాయము,పాలకొండ,మహబూబ్‌నగర్ నందు పూర్తిచేసిన దరఖాస్తులను సమర్పించాలని కోరారు.ఏప్రిల్ 22నుండి దరఖాస్తు లను ఉచితముగా పొందవచ్చునని యం.ఛత్రు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి,మహబూబ్ నగర్ జిల్లా గారు ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా స్థాయిలో వచ్చిన దరఖాస్తులను మే 14న జిల్లా కలెక్టర్ కార్యాలయం,మహబూబ్‌నగర్‌లో లాటరీ పద్ధతి ద్వారా (35) గురి నిఎంపిక చేయడం జరుగుతుందని, దరఖాస్తు చేసుకొను బాలబాలికల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 1,50,000 గ్రామీణ ప్రాంతం మరియు 2,00,000 పట్టణ ప్రాంతం వారికి ఉండవలెను. కుల, నివాస, ఆదాయ, ధృవీకరణ పత్రములు తహసీల్దార్ / మీ సేవ ద్వారా పొందిన వాటిని జిరాక్సు ప్రతులను 2 పాస్ పోర్ట్ ఫోటోస్, ఆధార్ కార్డులను దరఖాస్తునకు జతపరచి సమర్పించాలని పేర్కొన్నారు.

# పిల్లలు సన్మార్గంలో నడవాలి

## సర్పంచు చింత గాళ్ళ శ్రీనివాసులు

**ఉప్పునుంతల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** పిల్లలు చిన్ననాటి నుంచే సన్మార్గంలో నడిచినప్పుడే వారి జీవితం ఉజ్వలంగా మారుతుందని, కష్టపడి ఇష్టంగా చదువుకొని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఉప్పునుంతల గ్రామ సర్పంచు చింత గాళ్ళ శ్రీనివాసులు అన్నారు. విద్యార్థులు మంచి చదువుకొని సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆయన పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రాథమికోన్నత బాలుర పాఠశాలలో జరిగిన వార్షికోత్సవ కార్యక్రమానికి సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ శ్రద్ధ ఆసక్తి అలవర్చుకొని ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను పఠనం చేసినట్లయితే పరీక్షల సమయంలో సులభంగా సమాధానాలు రాయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండి ఆట పాటలపై మొగ్గు చూపాలన్నారు.అనంతరం గురుకుల పాఠశాల కు ఎంపికైన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు తో పాటు పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు వెంకటేష్, చందన, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


బాలుర పాఠశాలలో సర్పంచు చింత గాళ్ళ శ్రీనివాసులు చేతుల మీదుగా విద్యార్థులకు జ్ఞాపికలు అందజేత

# అంబులెన్స్‌లో సుఖ ప్రసవం

## టెక్నీషియన్ రిజ్వాన్, పైలెట్ కిరణ్‌ను అభినందించిన జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రత్నయ్య

**రేవల్లి,ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** రేవల్లి మండలం తలుపునూరు గ్రామానికి చెందిన పద్మకు(23) నిన్న రాత్రి పురిటి నొప్పులు రావడంతో స్థానిక అంబులెన్స్(108)కు సమాచారం అందించారు. బుధవారం రాత్రి (108) సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ఆమెను నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే క్రమంలో పురిటి నొప్పులు మరీ తీవ్రతరం కావడంతో, అంబులెన్స్ మెడికల్ టెక్నీషియన్ అయినటువంటి రిజ్వాన్ మార్గమధ్యలో అంబులెన్స్ ఆపి నార్మల్ డెలివరీ చేశారు. ఈమె పండంటి మగబిడ్డ కు జన్మనిచ్చింది. తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారు. వీరిని నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. ఈ అంబులెన్స్ సిబ్బంది అయినటువంటి ఇఎంటి రిజ్వాన్, పైలట్ కిరణ్ లను కుటుంబ సభ్యులు, వనపర్తి జిల్లా కోఆర్డినేటర్ రత్నమయ్య , ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవి అభినందించారు.


108 అంబులెన్స్‌లో ప్రసవం తల్లి బిడ్డలు క్షేమం

# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**మదనాపురం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మదనాపురం మార్కెట్ చైర్మన్ ప్రశాంత్ అన్నారు.గురువారం మండలంలోని కొన్నూరు గ్రామంలో ఐకెపి, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఎంపీటీసీ శరత్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు. ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తుందని తెలిపారు ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రైతులకు క్వింటాలుకు సన్న రకం రూ. 2689 దొడ్డురకం రూ. 2369 లు మద్దతు ధర ఇవ్వడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సమన్వయకర్త చుక్క మహేష్, మండలనాయకులు గూడుషా, జగదీష్, వేమన్న, హనుమాన్ రావు, బాలరాజు, అభిమన్యు రెడ్డి, వెంకటేష్ నాయక్, భాస్కర్ చారి, రాజు, మహేష్, రంగనాథ రెడ్డి, వెంకట స్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.


వరి కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న మార్కెట్ చైర్మన్ ప్రశాంత్

# కాళేశ్వరంపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు

- బీఆర్ఎస్‌పై విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టిపెట్టండి
- చౌకబారు తనాన్ని విడనాడి సీఎం హుందా తనాన్ని ప్రదర్శించండి
- భూత్పూర్‌లో మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నేతలు

**భూత్పూర్,ఏప్రిల్ 23,ప్రభాతవార్త :** కాళేశ్వరం కూలేశ్వరమైందని, నాటి సీఎం కేసీఆర్,ఇరిగేషన్ మాజీ మంత్రి హరీశ్‌రావు కాళేశ్వరం ప్రాజెక్టు పేరు మీద కోట్లు దండుకున్నారని చౌకబారుగా మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డికి కాళేశ్వరంపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టులాంటిదని,ఇకనైన ఇలాంటి చౌకబారు మాటలకు స్వస్తిచెప్పి సీఎం రేవంత్‌రెడ్డి తన పదవికి హుందాతనాన్ని తీసుకురావాలని బీఆర్ఎస్ పార్టీ భూత్పూర్ మండల అధ్యక్షుడు,మాజీ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు.గురువారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ చైర్మన్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి కేవలం తమ పార్టీ అధినేతల్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారన్నారు.బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన మూడేళ్లకే ప్రతిష్టాత్మకంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును చేపట్టి 90శాతం పనులు పూర్తి చేశారని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఖర్చు రు.90వేల కోట్లుకాగా,లక్ష కోట్లుగా కాంగ్రెస్ నాయకులు పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పెద్ద ప్రాజెక్టులో రెండు పిల్లర్లు కూలినంత మాత్రాన గోరంతలు కొండంతలు చేసి తెలంగాణ కోసం తెగించి కొట్లాడి సాధించుకుని పదేళ్ల పాటు తెలంగాణ సీఎంగా ఉన్న తమ అధినేతపై సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కడపడితే అక్కడ చౌకబారు మాటలు,అవాక్కులు చవాక్కులు పేలారని విమర్శించారు.ఇకనుంచైనా ఇలాంటి చౌకబారు మాటలు విడనాడి ప్రజాసంక్షేమం,రైతు సంక్షేమంపై దృష్టిని సారిస్తే బావుంటుందన్నారు.హైకోట్లు తీర్పు కాంగ్రెస్‌కు గుణపాఠం కావాలన్నారు.మీడియా సమావేశంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ కదిరె అశోక్‌రెడ్డి,జిల్లా మత్స్యకార సహకార సంఘం మాజీ అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ,పార్టీ ప్రధాన కార్యదర్శి తూము శ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎంపిపి సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్,పార్టీ పట్టణ అధ్యక్షుడు సత్తూర్ సురేష్‌గౌడ్‌తో పాటు పార్టీ సీనియర్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,టి మురళిధర్‌గౌడ్,మేకల సత్యనారాయణ ఇతర నాయకులు యాదిరెడ్డి,గడ్డం రాములు,సత్తూర్ అశోక్‌గౌడ్,బోల వెంకట్రాములు,సత్తూర్ రాకేష్‌గౌడ్,వడ్ల బ్రహ్మయ్య,చీపుర్ల తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## తహసీల్దార్ మల్లా రెడ్డి,ఎంపీడీఓ శ్రీనివాసులు

**నర్వ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నర్వ మండల తహసీల్దార్ మల్లా రెడ్డి,ఎంపీడీఓ శ్రీనివాసులు సూచించారు. నర్వ మండల లోని రాయికోడ్ గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డి.కృష్ణారెడ్డి తో పాటు గ్రామ ఉపసర్పంచ్ మ్యాతరి గోపాల్, కాంగ్రెస్ మండల నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుక వచ్చి మద్దత్తు ధర పొందాలని అన్నారు. రైతులు వరి ధాన్యాన్ని 17 శాతం తేమతో కొనుగోలు కేంద్రాలకు తీసుక రావాలని,దళారీలకు విక్రయించి మోసాలకు గురికావద్దని తెలిపారు.రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు కలుగనీయకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.రైతులకు గన్ని సంచుల కొరత, ఇతరత్రా సమస్యలు ఉంటే నేరుగా అధికారులకు ఫోన్ చేయాలని ఆయన కోరారు.ఈ కొనుగోలు కేంద్రాలను రైతుల ప్రయోనం కోసం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కేఎన్‌స్వామి,యం.నారాయణ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, యం. సత్యా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శరణప్ప, వివేక వర్ధన్ రెడ్డి, రామ కృష్ణ,నరసింహా, కురుమూర్తి, పీ.పరుశురాం రెడ్డి, ఎంఆర్ఐ మల్లేష్, పంచాయతి కార్యదర్శి రమేష్, ఏఈఓ కతలయ్య,జిపిఒ అంబమ్మ, పిఏసిఎస్ సిబ్బంది ఉదయ్ కుమార్, రాజు, సునీల్, శివ రైతులు రసూల్, మన్సూర్ పాష, లంకాల జగన్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

# ముంపు రైతుల బందుకు సహకరించిన వ్యాపారస్తులు

## ఒప్పంద కాపీలపై సంతకాలు చేసుకొని 9 నెలలు పూర్తయిన రైతు ఖాతాలో ఒక్క రూపాయి పడలే

**ఖిల్లాగణపురం ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ఘనప సముద్రం ముంపు రైతుల బందు పిలుపుమేరకు గురువారం మండల కేంద్రంలోని వ్యాపారస్తులు తమ షాపులను మూసివేసి స్వచ్ఛందంగా బంద్ చేసి రైతులకు సహకరించారు. ఈ సందర్భంగా ముంపు రైతుల అఖిలపక్ష కమిటీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి తోపాటు రాళ్ల కృష్ణయ్య మాట్లాడుతూ ఘనపురం ముంపు రైతులకు గత ప్రభుత్వ హయాంలో మార్కెట్ విలువ ప్రకారం ఎకరా ఆరు లక్షలు ఉంటే మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి 11 లక్షల 25,000 ఒక ఎకరాకు నష్టపరిహారం అందిస్తామని చెప్పారని దానిని కాదని రైతులందరూ ఒప్పుకోలేదని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 20 నుండి 25 లక్షల అందజేస్తామని శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి రైతులకు హామీ ఇచ్చారని ఎన్నికల్లో గెలిచిన తర్వాత గత ప్రభుత్వం జీవో ప్రకారమే చెల్లింపులు చేస్తామని మాయమాటలు చెప్పి రైతులను మోసగించారని చెప్పారు. 12 లక్షల 60 వేల రూపాయలు ఎకరాకు అందజేస్తామని భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ 9 నెలల క్రితం అవార్డు కాపీలపై రైతులతో సంతకాలు చేయించుకునిఇప్పటివరకు రైతుల ఖాతాలో ఒక్క రూపాయి కూడా వేయలేదని ఎప్పుడు రైతులు అడిగినా కూడా తొందరలోనే వేస్తామని బుకాయిస్తున్నారని నిరుపేద రైతులు ఇల్లు కట్టుకోవడానికి,తమ ఆడపిల్లల పెళ్లిళ్లు చేసుకోవడానికి ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి ఘనప సముద్రం ముంపు రైతులకు నష్టపరిహారం అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇలాగే అలసత్వం వహిస్తే రాబోయే రెండు రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు రాఘవేందర్ రెడ్డి కురువ మాసయ్య చంద్ర య్య చౌడం రాములు బాల్రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి డి మల్లేష్ ఆంజనే యులు గౌడ్ పలువురు రైతులు బందుకు సహకరించిన బిజెపి నాయకులు బుచ్చిబాబు గౌడ్ విక్రమ్ ఆశన్న రామచంద్రాయలకు రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.


గణపురం బందులో పాల్గొన్న రైతులు

# ధన్వాడ మండలంలో వడ్ల కొనుగోలు ఆలస్యంపై రైతుల ఆగ్రహం !

**ధన్వాడ,ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** మండలం కేంద్రమైన ధన్వాడలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వారం రోజులు గడిచినా ఇప్పటికీ వడ్లు కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్రాలు ప్రారంభించామని ప్రకటించినప్పటికీ, ప్రాక్టికల్‌గా కొనుగోళ్లు చేపట్టకపోవడం రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో సింగిల్ విండో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. వడ్లు కొనకపోతే రైతులు ఎలా బతుకుతారు? వడ్ల కేంద్రాలు తెరవడం కేవలం వడ్ల కేంద్రాలను తెరిచాము అని చెప్పుకోవడానికేనా " అంటూ అధికారుల నిరక్ష్య వైఖరిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రైతులు మాట్లాడుతూ వడ్లు కొనక ఆలస్యం చేయడంతో వర్షాలు పడితే పంట నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని, నిల్వ సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వడ్ల కొనుగోళ్లు ప్రారంభించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువ నాయకులు ఇర్ఫాన్, కురువ నవీన్ మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోంది. వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వారం రోజులు గడిచినా ఇప్పటివరకు ఒక్క గింజ కూడా కొనలేదు. ఇదేనా రైతు సంక్షేమం?" అని ప్రశ్నించారు. వర్షాలు కురిస్తే వడ్లు తడిసి రైతులకు భారీ నష్టం వాటిల్లే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకా వారం రోజుల్లో వడ్ల కొనుగోలు ప్రారంభించకపోతే ప్రభుత్వ కార్యాలయాల ముందు బీఆర్ఎస్ పార్టీ తరఫున ధర్నాలు నిర్వహిస్తాం. అవసరమైతే రోడ్ల దిగ్బంధం కూడా చేపడతాం" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు గొల్ల నర్సింహులు, గొల్ల మాణిక్యప్ప, డోలు బాలప్ప, గోపాల్ రెడ్డి, గొల్ల రాములు, బిల్లకల్ల నర్సింహులు, రాజోల మల్లప్ప, వన్నికోటి శివ, పంది కృష్ణయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కే.శివరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు వడ్ల శాంతి కుమార్, బీఆర్ఎస్ యువ నాయకులు అలుగు మీద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న రైతులు

# ఘనంగా మహర్షి భగీరథ జయంతి వేడుకలు

**నారాయణ పేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా కలెక్టరేట్‌లో మహర్షి భగీరథ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.వీసీ హాల్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది.స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణీంద్రరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై భగీరథమహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగీరథుడు గొప్ప తపస్వి అని పేర్కొన్నారు. తన తపస్సుతో శివుడిని ప్రసన్నం చేసి గంగానదిని భూమికి తీసుకువచ్చాడని తెలిపారు అందుకే గంగానదిని భగీరథి అని పిలుస్తారని వివరించారు. భగీరథ మహర్షి చూపిన దీక్ష, సంకల్పం భారతీయ సంస్కృతిలో విశిష్ట స్థానం పొందిందని అన్నారు. ఆయన జీవితం ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు .సమాజంలో ఉన్న అసమానతలు, అన్యాయాలను తొలగించేందుకు ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత ఆయన జీవితం నుండి స్ఫూర్తి పొందాలని సూచించారు. జిల్లా ప్రజలందరికీ భగీరథ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీధర్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డీపీఆర్‌వో ఎం.ఏ. రషీద్, సగర సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు సాగర్, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు విజయ్ సాగర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, బీసీ సంఘాల నాయకులు ఇతరులు పాల్గొన్నారు.


మహర్షి భగీరథ జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్, ఇతర అధికారులు

# రాగూర్ స్కూల్ టాపర్స్‌కు మెడల్స్, మెమొంటోలు,ప్రగతి పత్రాల అందజేత


రాగూర్ స్కూల్ విద్యార్థిని,విద్యార్థులతో స్కూల్ కరస్పాండెంట్,ప్రిన్సిపాల్ ఇతర ఉపాధ్యాయురాళ్లు

**భూత్పూర్,ఏప్రిల్ 23,ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణంలోని బీసీ కాలనీలో ఉన్న రాగూర్ మెమోరియల్ స్కూల్ 2025-26 విద్యా సంవత్సరానికి స్కూల్ టాపర్స్‌గా నిలిచిన ఐదుగురు విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ కరస్పాండెంట్ గొడుగు వెంకటయ్య,ప్రిన్సిపాల్ కాడ్లూర్ చాముండేశ్వరిలు అకాడెమిక్ ఆఖరి రోజు 23వ తేది గురువారం మెమొంటోలు,మెడల్స్,ప్రగతి పత్రాలు అందజేసి బాలబాలికలను ప్రోత్సాహించారు. స్కూల్ టాపర్స్‌గా నిలిచిన గొడుగు సంజీవ(7వ తరగతి), చీపుర్ల హర్షిక(5వ తరగతి),చీపుర్ల కార్తీక(7వ తరగతి),గొడుగు రిషిత(4వ తరగతి),గడ్డమీది మహేష్(7వ తరగతి)లను కరస్పాండెంట్ గొడుగు వెంకటయ్యతో పాటు ప్రిన్సిపాల్ కాడ్లూర్ చాముండేశ్వరి ఉపాధ్యాయురాళ్లు సన,మాధవి, పుష్పలత,సృష్టి,రాణి అభినందించారు.

# ఈటెల రాజేందర్‌ను కలిసిన రేవల్లి మండల బిజెపి నాయకులు

**రేవల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో గురువారం ఉదయం షామీర్పేట్ నివాసంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్‌ను రేవల్లి మండల నాయకులు కలిశారు. కలిసినవారిలో రేవెల్లి మండలం వనపర్తి జిల్లా గిరిజన మోర్చా నాయకుడు తిరుపతి నాయక్ ,పాతతాండ గ్రామపంచాయతీకి నిధులు కేటాయించాలని మనవి చేశారు. మొన్న జరిగినటువంటి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఎంపీ నిధులతో అంతో ఇంతో సాయం చేయాలని తిరుపతి నాయక్ కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# ప్రారంభమైన శ్రీశేష దాసుల ఆరాధన


శాస్త్రోక్తంగా నిర్వహించిన శ్రీ ధన్వంతరి హోమం

**మల్దకల్ ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** అపరోక్ష జ్ఞాని మల్దకల్ శ్రీశేష దాసుల 141 ఆరాధన ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి.శ్రీశేషదాసుల వంశస్థులైన ధీరేంద్ర రాఘవేంద్రదాస్ విష్ణు దాస్ ఆధ్వర్యంలో ఉదయం పూర్వారాధన సందర్భంగా దాసుల వారి ఉత్సవ విగ్రహానికి, దాసుల వారి కట్ట దగ్గర పంచామృతాభిషేకం పుష్పాలంకరణ నిర్వహించారు. అనంతరం వేద పండితులు ప్రసన్న చారి ఆధ్వర్యంలో శ్రీ ధన్వంతరి హోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే శృతి కేరురి వారిచే సంగీత కచేరి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయచైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు,ఈవో సత్య చంద్రారెడ్డి,శ్రీనివాసచారి,మోహన్ రావు, మధుసూదనా చారి, రమేష్, రవి, పట్వారి అరవిందరావు, శేషగిరిరావు, బాబురావు, గట్టు శ్రీధర్ రావు, శ్రీకాంత్ జోషి, కైలాష్ రావు,గార్లపాడు చక్రధర్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా భగీరథుడి జయంతి

**ఖిల్లా ఘనపురం మార్చి 23, ప్రభాతవార్త :** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో గురువారం మహాముని భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సగరులు మాట్లాడుతూ దివి నుండి భువికి గంగను తీసుకొచ్చిన మహాముని భగీరథుడని అకొంటిత దీక్షకు పెట్టింది పేరని కొనియాడారు. ఇప్పటి యువత భగీరథుని ఆశయాలను ఆసరాగా చేసుకుని పట్టుదలతో విజయాలు సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటంపల్లి సర్పంచ్ రామాంజనేయులు, బిజెపి నాయకులు భిన్నూరు ఆశన్న, మలికి మీయానిపల్లి సర్పంచ్ రామకృష్ణ, గుంటి రాములు, గుంటి శీను, పలువురు పాల్గొన్నారు .

# నెరవేరిన సొంతింటి కల

**దామరగిద్ద, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలం కంసాన్‌పల్లి గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మార్కెట్ చైర్మన్ సదాశివ రెడ్డి, గ్రామ సర్పంచ్ మంగు సుశీలమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న గృహ పథకాల ద్వారా ప్రతి కుటుంబం సొంత ఇంటి కలను సాకారం చేసుకోవాలని సూచించారు.ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు పొందిన లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# దామరగిద్దలో సీసీ రోడ్డుకు శ్రీకారం

**దామరగిద్ద, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కేంద్రంలో మౌలిక వసతుల అభివృద్ధి దిశగా మరో ముఖ్యమైన అడుగు పడింది. సంజీవరాయ చౌరస్తా నుండి నగరేశ్వర దేవాలయం వరకు నిర్మించిన సీసీ రోడ్డును గ్రామ సర్పంచ్ అద్దన్ కనికి రెడ్డి, ఉప సర్పంచ్ సత్యనారాయణ శుభారంభం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ అద్దన్ కనికి రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రాథమిక వసతుల విస్తరణకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. నూతనంగా నిర్మించిన ఈ సీసీ రోడ్డుతో ప్రజలకు రాకపోకలు సులభతరం అవడంతో పాటు, వర్షాకాలంలో తలెత్తే ఇబ్బందులు గణనీయంగా తగ్గనున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, నాయకులు గోపాలరావు, ఖాజామియా, వెంకట్రాములు, రఘు, వెంకట్రామ రెడ్డి, వార్డు సభ్యులు బాబు, కురుమప్ప, వెంకప్ప తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలో పదో తరగతి మూల్యాంకనం పూర్తి : డీఈఓ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ విజయవంతంగా పూర్తైందని నాగర్‌కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) ఏ.రమేష్ కుమార్ తెలిపారు.విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మూల్యాంకన కేంద్రంలో ఉపాధ్యాయులు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సమాధాన పత్రాల పరిశీలనను సకాలంలో పూర్తి చేసినట్లు డీఈఓ వెల్లడించారు. మూల్యాంకన ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.డీఈఓ రమేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి సమాధాన పత్రాన్ని నిబంధనలకు అనుగుణంగా జాగ్రత్తగా పరిశీలించడంతో పాటు మార్కుల నమోదు ప్రక్రియను కూడా సమాంతరంగా నిర్వహించినట్లు తెలిపారు.తద్వారా ఫలితాల తయారీకి అవసరమైన ప్రాథమిక పనులు వేగంగా పూర్తయ్యాయని చెప్పారు. మే మొదటి వారంలో 10వ తరగతి ఫలితాల విడుదలకు రాష్ట్ర స్థాయిలో ఏర్పాట్లు జరుగనున్నాయి. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈ మూల్యాంకన ప్రక్రియలో నాగర్‌కర్నూల్ వనపర్తి జిల్లాల ఉపాధ్యాయులు పాల్గొని, నిర్దేశిత సమయానికి పని పూర్తి చేయడంలో కీలక పాత్ర పోషించారని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అత్యంత జాగ్రత్తగా మూల్యాంకనం నిర్వహించినట్లు డీఈఓ రమేష్ కుమార్ తెలిపారు.

## రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**పెద్దమందడి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** పెద్దమందడి మండల పరిధిలోని దొడగుంటపల్లి పాము రెడ్డి పల్లి బలిజపల్లి గ్రామాలలో గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వరి కొనుగోలు కేంద్రాలను వనపర్తి మార్కెట్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ మహబూబాబాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు పండించిన ప్రతి గింజలు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వారన్నారు. ఎలాంటి ఆందోళన చెందకుండా వారు రైతులకు ధైర్యం చెప్పాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధికారులు జగదీశ్వర్ రెడ్డి, సుధాకర్, ఏఈఓ, మాజీ జడ్పీటీసీలు వెంకట్ స్వామి, రమేష్ గౌడ్, సర్పంచులు పెంటన్న, మధిర మంజుల, శ్రీశైలం, నాగేష్, నాయకులు కొత్తకాపు వెంకటేశ్వర్ రెడ్డి, కొర్రపాటి సుదర్శన్, పూలకపాటి శేఖర్ రెడ్డి, జనపల్లి వెంకటేశ్వర రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, నిరంజన్, నాగిరెడ్డి, కమలారెడ్డి, కొమ్ము చెన్నయ్య, కొమ్ము కేశవులు శ్యాంసుందర్ ,మహిళా సంఘం సభ్యులు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం

**మద్దూరు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు చిన్నవోళ్ల లక్ష్మిలకు సంబంధించిన ఎండి. యుసుబి అధికారికంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ పిఎసిఎస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూళ్ళ నరసింహ మాట్లాడుతూ పేద ప్రజలకు సొంత గృహం కల్పించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ద్వారా లబ్ధిదారుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎం. సాయప్ప, ఉప సర్పంచ్ భీమమ్మ మద్దూరు మున్సిపల్ కౌన్సిలర్ బంగారు గోవిందు హౌసింగ్ ఏఈ శాంత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ఎండి. షాజిల్ పాల్గొన్నారు. గ్రామ వార్డు సభ్యులు, సి. చంద్రప్ప, జి. రఘు, మహిపాల్, కృష్ణ, ఖజా, లాలప్ప తదితరులు హాజరయ్యారు.గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 49వరోజు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

**వడ్డేపలి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, మున్సిపల్ కమిషనర్ ఎస్.రాజయ్య ఆదేశాల మేరకు వడ్డేపల్లిమున్సిపాలిటీ పరిధిలో 49వ రోజున ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా కమిషనర్ ఆదేశాల మేరకు 3వ వార్డులో సిసి డ్రైనేజీ లలో డిస్టింగ్ చేసిన మట్టి కుప్పలను ఎత్తించడం జరిగింది.3వ వార్డు నందు కాలనిలలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న పొదలు తొలగించి పారిశుధ్యవాహనము ద్వారా డంపింగ్ యార్డు కి తరలించడం జరిగింది. 9వ వార్డు నందు కాలనిలలో రోడ్ కి ఇరువైపుల ఉన్న పొదలు తొలగించి పారిశుధ్య వాహనము ద్వారా డంపింగ్ యార్డు కి తరలించడం జరిగింది. 4 శాంతినగర్ మెయిన్ రోడ్ లో ఎన్టీఆర్ విగ్రహం నుండి డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రత్యేక సానిటేషన్ నిర్వహించడం జరిగినది. ఇకపోతే మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వాల్సిన అవసరంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.

## పప్పు యాదవ్ వ్యాఖ్యలపై పేటలో మహిళల ఆగ్రహం దిష్టిబొమ్మ దహనం

**నారాయణపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జన్ అధికార్ పార్టీ అధ్యక్షుడు పప్పు యాదవ్‌పై నారాయణపేట జిల్లా కేంద్రంలో మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడుతూ మహిళలపై అవమానకర వ్యాఖ్యలు చేయడం దారుణమని మండిపడ్డారు. పార్లమెంట్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అంశంపై మాట్లాడుతూ పప్పు యాదవ్ చేసిన వ్యాఖ్యలు స్త్రీలను కించపరిచే విధంగా ఉన్నాయని విమర్శించారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, పార్టీ అధ్యక్ష పదవి నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి మిస్కిన్, ఆర్పీల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సౌభాగ్య మాట్లాడుతూ మహిళలను చిన్నచూపు చూడడం మానుకోవాలని హెచ్చరించారు. స్త్రీలను గౌరవించి అన్ని రంగాల్లో ఎదగడానికి సహకరించాలని కోరారు. మాజీ మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భాను ప్రసాద్, జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ కూడా మహిళల పట్ల గౌరవం పెంపొందించాలని సూచించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆర్పీల యూనియన్ నాయకులు సుజాత, లింగమ్మ, నాగేంద్రమ్మ, రాధికా, కౌసల్య, పుష్ప, విద్య, శోభ, కవితతో పాటు ఆశా యూనియన్ నాయకులు ఉమ, కృష్ణవేణి, అరుణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరుతున్న సొంతింటి కలలు

**ఘనంగా ఇందిరమ్మ గృహ ప్రవేశాలు**

**దామరగిద్ద, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలం ఉడుమలగిద్ద గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మాణం పూర్తి చేసుకున్న గృహాలకు గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. లబ్ధిదారులు చాకలి వెంకటమ్మ, షామమ్మల కొత్త ఇళ్లను హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, గ్రామ సర్పంచ్ సత్యమ్మ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.ఈ సందర్భంగా హౌసింగ్ పీడీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఉడుమలగిద్ద గ్రామంలో ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరైన సుమారు 37 ఇళ్ల నిర్మాణాలు పురోగతిలో ఉండటం ఆనందకరమని తెలిపారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడంలో ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ, గ్రామ కార్యదర్శి, సిపిఎం జిల్లా నాయకులు గోపాల్, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు హన్మిరెడ్డి, వీరప్ప, సిపిఎం గ్రామ కార్యదర్శి ప్రకాష్, ఉపసర్పంచ్ తాయప్పతో పాటు హన్మంతు, మధు, దానమ్మ, మల్లేష్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## భగీరథ మహర్షి ప్రతి ఒక్కరికి ఆదర్శం

**గద్వాల ఏప్రిల్ 23, ప్రభాత వార్త :** అసాధ్యం అనుకున్న గంగమ్మను భూమండలంకు తీసుకొచ్చి సకల జీవరాశులకు నీటిని అందించిన భగీరథ మహర్షి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తారని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి వద్ద మహర్షి చిత్రపటానికి అధికారులు, సగర సంఘం నేతలు పూలమాలలు వేసి, పూజలు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహర్షులు అంటేనే గొప్ప వ్యక్తులని, అందులోనూ భగీరథ మహర్షి తన తపోశక్తితో సాధించిన విజయం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఎవరైనా ఏదైనా ప్రయత్నం చేసేటప్పుడు విజయం వరించకుంటే భగీరథ మహర్షిని తలుచుకోమని పెద్దలు చెబుతుంటారని, దాంతో విజయం సాధించే వరకు ప్రయత్నం చేస్తూనే ఉండాలన్న అర్థం వస్తుందన్నారు. ఇలాంటి గొప్ప వాళ్ళు చూపిన మార్గం, చేసిన సమాజ సేవ గుర్తు చేసుకునేందుకు ప్రభుత్వం ఏటా అధికారికంగా జయంతి ఉత్సవాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మహర్షి గొప్పతనం గురించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, డీఈవో విజయలక్ష్మి, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, ఇతర అధికారులు, సగర సంఘం నేతలు, తదితరులు పాల్గొన్నారు.



చిత్రపటానికి పూలమాలవేసి పూజలు చేస్తున్న అదనపు కలెక్టర్

## ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

**- భగీరథ మహర్షి పట్టుదల సేవాభావం ప్రతి ఒక్కరికి ఆదర్శం**

**- జిల్లా కలెక్టర్ , ఎమ్మెల్సీ కూచ్చుకుళ్ళ దామోదర్ రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** భగీరథ మహర్షి పట్టుదల, సేవాభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం భగీరథ మహర్షి జయంతి సందర్భంగా శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి,నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మహర్షి భగీరథుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ అసాధ్యాన్ని సుసాధ్యం చేసి గంగానదిని భూమికి తెచ్చిన మహనీయుడిగా భగీరథుడు చరిత్రలో నిలిచిపోయారని, అందుకే గొప్ప ప్రయత్నాలను భగీరథ ప్రయత్నంగా పిలుస్తారని కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. లక్ష్యం పట్ల అంకితభావం,పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైన పనినైనా సాధించవచ్చునని, భగీరథుని జీవితం యువతకు గొప్ప సందేశమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది భగీరథ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందని, ఈ వేడుకల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొని భగీరథుని ఆశయాలకు అనుగుణంగా సమాజంలో నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ భగీరథుడు భూమిపైకి గంగను తెచ్చిన మహనీయుడని,వారి త్యాగనీరతి,పట్టుదల ఆదర్శనీయమని ఎమ్మెల్సీ కొనియాడారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడిఉందని,భగీరథుని ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సగర కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.సగర కుల సంఘాల ప్రతిపాదనలను ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.నాగర్‌కర్నూల్ పట్టణంలో అందుకు అవసరమైన ఏర్పాట్లను చేస్తామని హామీ ఇచ్చారు. సగర కుల సంఘ నాయకులు వక్తలు మాట్లాడుతూ భగీరథుని స్మరిస్తూ, విగ్రహాన్ని సగరకుల భవనాన్ని ఏర్పాటుకు, కృషి చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సహాయ అధికారి శ్రీరాములు, వివిధ శాఖల జిల్లా అధికారులు,సగర సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు సాగర్, 18వ వార్డు కౌన్సిలర్ చంద్రకళ సాగర్, సగర సంఘం నాయకులు అల్లం రాముడు, సీనియర్ జర్నలిస్టు సాయిలు సాగర్, లక్ష్మణ్ సాగర్ ,టౌన్ అధ్యక్షులు బాలయ్య సాగర్, బంగారయ్య సాగర్, సూరంపల్లి సుధాకర్ సాగర్, సంఘం నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్సీ

## అచ్చంపేటలో ఆధ్యాత్మిక శోభ

**ఘనంగా బొడ్రాయి,పోచమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు**

**ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు**

**అచ్చంపేట,ఏప్రిల్,23 ప్రభాతవార్త:**అచ్చంపేట పట్టణంలో ఆధ్యాత్మిక శోభా వెల్లివిరిసింది. శ్రీ మహా త్రిపుర సుందరీ స్వరూపమైన గ్రామ బొడ్రాయి (నాభిశిల) శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో విశేష పూజలు, హోమాలు నిర్వహించారు.ఈవేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ,దంపతులు మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు దంపతులు కలిసి పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి సన్నిధిలో ఏర్పాటు చేసిన యజ్ఞంలో పాల్గొని నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకోవడంతో ఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి.అనంతరం గ్రామ ప్రజలు బొడ్రాయి (నాభిశిల)కినీళ్లతో అభిషేకం చేశారు.ఈకార్యక్రమంలో పట్టణ పురప్రముఖులు, సీనియర్ రాజకీయ నాయకులు, వివిధ శాఖల ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముగిసిన విద్యార్థుల సమావేశం



విద్యార్థులకు ప్రగతి నివేదిక అందజేస్తున్న దృశ్యం

**ఉప్పునుంతల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ( పిటీఎం) అత్యంత ఉత్సాహ భరిత వాతావరణంలో సమావేశం కొనసాగింది. ఈ విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థుల వార్షిక ఫలితాలను వెల్లడించారు. అనంతరం విద్యార్థులు వార్షిక పరీక్షలలో సాధించిన మార్కులతో కూడిన ప్రగతి పత్రాలను ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేశారు. ప్రతి విద్యార్థి యొక్క విద్యార్థుల నైపుణ్యాలను ,వారి వ్యక్తిగత బలాబలాలను తల్లిదండ్రులకు వివరించారు. ఎండల తీవ్రత దృష్ట్యా విద్యార్థులు మధ్యాహ్న సమయంలో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, బావులు,చెరువులు,కుంటల దగ్గరికి వెళ్లకూడదని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. అదేవిధంగా ప్రతిరోజు తగినంత మంచి నీరు తాగుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. సెలవుల్లో సమయాన్ని వృధా చేయకుండా ప్రతిరోజు కనీసం గంటసేపు పుస్తక పఠనం చేయాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. పిల్లలు సెలవుల్లో సెల్‌ఫోన్లకు పరిమితం కాకుండా, వారిలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడంలో తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజస్వ ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు నీలం శ్రీధర్, పోకల సతీష్, శ్యాంసుందర్ గౌడ్, అజ్మతుల్లా, శ్రీనివాసులు, మల్లారెడ్డి, లక్ష్మణ్, గోపి, రాజు, రాజ వర్ధన్ రెడ్డి, కల్పన, శ్యామల గౌరీ, బిల్క్వీస్, కవిత, శ్రీలత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సంపూర్ణ పోషణతోనే స్త్రీ శిశు వికాసం : సిడిపివో

**లింగాల,ఏప్రిల్23, ప్రభాతవార్త** : సంపూర్ణ పోషణ తోనే స్త్రీ శిశు చిన్నారుల ఆరోగ్యవికాసం ఉంటుందని సిడిపివో దమయంతి అన్నారు.అప్పాయిపల్లి గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో సర్పంచ్ విజయ కృష్ణతో కలిసి పోషణ పక్షం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహార అధిగమించడం తమ ఆరోగ్యాన్ని సమాజ శ్రేయస్సుకు దోహదపడాలనే ఉద్దేశంతో ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా పోషణ పక్షోత్సవాన్ని నిర్వహిస్తున్నదని వెల్లడించారు.ఇళ్లలోస్వయంగా బలవర్ధకమైన ఆహారాన్ని ఎలా తయారు చేసుకోవాలో నేర్పిస్తారని తెలిపారు. అంగన్‌వాడి కేంద్రాల్లోకూరగాయలు,పండ్లు,పోషకాహార నిత్యవసర వస్తువుల ప్రదర్శన,సామూహిక సీమంతాలు,అక్షరాభ్యాసం నిర్వహిస్తారని తెలిపారు.స్థానిక మహిళలకు ప్లాస్టిక్ నిషేధం, వ్యర్థాల సేకరణ, నీటి సంరక్షణ,పర్యావరణ పరిరక్షణ గురించి వివరిస్తారన్నారు.పిల్లల్లో ఊబకాయం కాకుండా పాటించాల్సిన జీవనశైలి గురించి అవగాహన కల్పిస్తారన్నారు.ఆరోగ్యకరమైన ఆహారఅలవాట్లు సమతుల ఆహారం అవసరమన్నారు.రోజువారిజీవనవిధానంలో పోషకాహార పాత్ర గురించి వివరించారు.గర్భందాల్చిన రోజు నుంచి బిడ్డ పుట్టిన తర్వాత ఉన్న వేయి రోజుల ప్రాముఖ్యతపై స్పష్టమైన అవగాహన కల్పించారు.ఈదశలోతల్లి శిశువుకు సరైన పోషణ ఎంతో కీలకమని వివరించారు. అంగన్‌వాడి సేవలను సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. సర్పంచ్ విజయ కృష్ణ, సిడిపివో దమయంతి, డీప్యూటి సర్పంచ్ వెంకటయ్య, ఐసిడిఎస్ సూపర్ వైజర్ గిరిజ, స్కూల్ హెచ్ఎం అరవింద్ , పంచాయితీ వెంకటేష్ ,అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వసతులతో ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధి : ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**అచ్చంపేట, ఏప్రిల్,23 ప్రభాతవార్త:**అన్ని వసతులతో అచ్చంపేట పట్టణంలో రాజీవ్ మినీ ఎన్టీఆర్ స్టేడియం క్రీడాకారులకు వేదిక కావాలని ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ అన్నారు. గురువారం పట్టణంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమావేశం ఏర్పాటుచేసి స్టేడియంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై అడిగి అధికారులను తెలుసుకున్నారు. మౌలిక వసతుల మెరుగుదల, క్రీడాకారులకు అవసరమైన సదుపాయాల కల్పన, మైదానం స్థాయి పెంపు, ప్రేక్షకుల కోసం సౌకర్యాల విస్తరణ వంటి అంశాలపై చర్చించారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసి, యువతకు ఉత్తమ క్రీడా వేదికగా ఎన్టీఆర్ స్టేడియంను తీర్చిదిద్దాలని సూచించారు. పనుల్లో ఎటువంటి ఆలస్యం లేకుండా నాణ్యతతో పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు,ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది,సంబంధిత ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సేవాభావంతో పనిచేయాలి

**అచ్చంపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**రక్షిత మహిళ సొసైటీ ఆధ్వర్యంలో గత 11సంవత్సరాలుగా అంబలి కేంద్రం నిర్వహించడం అభినందనీయమని ప్రతి ఒక్కరు సేవాభావంతో పనిచేయాలని పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట కిషోర్ అన్నారు. గురువారం కోట కిషోర్, ప్రశాంతి ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా అంబలి దాతలుగా అంబలి కేంద్రానికి ఒక్క రోజు అయ్యే ఖర్చు నిర్వాహకులకు అందజేశారు. ఎండాకాలంలో రెండు నెలలు వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజలకు అంబలి పోసి వారి దాహాన్ని, ఆకలిని తీరుస్తున్న రక్షిత మహిళ సంఘం కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రక్షిత మహిళ సంఘం సభ్యులు, పద్మశాలి సంఘం కార్యదర్శి గంజి రమేష్ పాల్గొన్నారు.

## రెండోరోజుకు చేరుకున్న ఆర్టీసీ సమ్మె

**కార్మికులు శాంతియుత నిరసన ర్యాలీ**

**అచ్చంపేట,ఏప్రిల్,23 ప్రభాతవార్త:**ఆర్టీసీ సమ్మె రెండో రోజుకు చేరుకున్న నేపథ్యంలో అచ్చంపేటలో ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టారు. అచ్చంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ పిఎం.డి ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం నాలుగు గంటల నుంచే అద్దె బస్సులను రంగంలోకి దింపడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. అచ్చంపేట డిపోలో మొత్తం 58ప్రభుత్వ బస్సులు,27అద్దెబస్సులు ఉన్నప్పటికీ, సమ్మె కారణంగా గురువారం ఒక్క ప్రభుత్వ బస్సు మాత్రమే నడిపించారు.అయితే 27అద్దె బస్సులను నాగర్‌కర్నూల్,మహబూబ్‌నగర్,హైదరాబాద్, మద్దిమడుగు మార్గాల్లో నడిపిస్తూ రవాణా సౌకర్యాన్ని కొనసాగించారు.ఆర్టీసీ కార్మికులు డిపో వద్ద వేసుకున్న టెంట్లను పోలీసులు తొలగించారు. వంటావార్పు కార్యక్రమానికి అనుమతుల్లేవంటూ ఆంక్షలు విధించడంతో వాయిదా వేసుకొని శాంతియుతంగా ప్రధాన రహదారిపై నిరసన ర్యాలీ కొనసాగించారు.అనంతరం అంబేద్కర్ కూడలి వద్ద వారు మాట్లాడుతూ మా డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే దిశగా ఆలోచన చెయ్యాలని లేని ఎడల సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు.హక్కులను అడిగితే హుకుం జారీచేయడం ఏంటని ప్రభుత్వంపై మండిపడ్డారు.

## పిల్లలు సన్మార్గంలో నడవాలి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**సర్పంచు చింత గాళ్ళ శ్రీనివాసులు**

**ఉప్పునుంతల,ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** పిల్లలు చిన్ననాటి నుంచే సన్మార్గంలో నడిచినప్పుడే వారి జీవితం ఉజ్వలంగా మారుతుందని, కష్టపడి ఇష్టంగా చదువుకొని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఉప్పునుంతల గ్రామ సర్పంచు చింత గాళ్ళ శ్రీనివాసులు అన్నారు. విద్యార్థులు మంచి చదువుకొని సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆయన పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రాథమికోన్నత బాలుర పాఠశాల లో జరిగిన వార్షికోత్సవ కార్యక్రమానికి సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ శ్రద్ధ ఆసక్తి అలవర్చుకొని ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను పఠనం చేసినట్లయితే పరీక్షల సమయంలో సులభంగా సమాధానాలు రాయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండి ఆట పాటలపై మొగ్గు చూపాలన్నారు. అనంతరం గురుకుల పాఠశాల కు ఎంపికైన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు తో పాటు పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు వెంకటేష్, చందన , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తాం

**- మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్‌కుమార్**

**కల్వకుర్తి,ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణాన్ని ఎమ్మెల్యే సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని మున్సిపల్ చైర్మన్‌బృంగిరత్నమాల ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు.కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తా నుండి శివాజీ చౌక్ వరకు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో దాదాపు రూ.3కోట్లతో చేపట్టిన రోడ్ విస్తీర్ణణ, కాలువ, డివైడర్ పనులకు గురువారం కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ పనులను ప్రారంభించారు.ఈసందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కృషితో కల్వకుర్తి పట్టణాన్ని మరింత అభివృద్ధిపథంలో నడిపిస్తామన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లాఅధికార ప్రతినిధి చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కౌన్సిలర్లు రాజేష్ కుమార్, చిత్తారి ఎల్లమ్మ శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ పనిముట్లు దగ్ధం

**వెల్దండ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**వెల్దండ మండలం రాచూర్ గ్రామానికి చెందిన దుబ్బ సుగుణమ్మకు చెందిన షెడ్డు ప్రమాదవశాత్తు దగ్ధమైంది. అందులో దాచి ఉంచిన రూ.2లక్షల రూపాయల విలువ గల నలభై స్ప్రింక్లర్ పైపులు, నల్లాలతో పాటు వ్యవసాయ పనిముట్లు ఖాళీ బూడిద కావడంతో రైతు బోరున విలపించారు. సేద్యం చేసుకోవాలంటే పనిముట్లు తప్పనిసరి అని అవి కాలి బూడిదవడంతో దిక్కుతో చని పరిస్థితి నెలకొందని రైతు వాపోయాడు. అధికారులు, నాయకులు స్పందించి ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

## రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలు

**- ఒకరి పరిస్థితి విషమం**

**ఊర్కొండ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**ఊర్కొండ మండల పరిధిలో గురువారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయలైన సంఘటన చోటు చేసుకుంది. మండల పరిధిలోని కాటన్‌మిల్ సమీపంలో చోటు చేసుకున్న ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వెల్దండ మండల పరిధిలోని చెదురుపల్లి (పోషమ్మ గడ్డతండ) నివాసితులు ఈ.రమణ (65), ఆయన భార్య అంజమ్మ (50) కలిసి పని నిమిత్తం దోనూర్ గ్రామానికి వెళ్లారు. తిరిగి వస్తున్న క్రమంలో ఊర్కొండ మండలంలోని కాటన్ మిల్ సమీపానికి చేరుకోగానే ఒక్కసారిగా కుక్కల గుంపు బైక్‌కు అడ్డంగా వచ్చాయి. ఈ క్రమంలో బైక్ అదుపుతప్పి కింద పడిపోవడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంలో ఈ.రమణ తలకు తీవ్రమైన గాయం, భార్య అంజమ్మకు కాలు విరిగింది. స్థానికులు వెంటనే స్పందించి వారిని ఆసుపత్రికి తరలించగా వైద్యులు ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం ఇద్దరిని హైదరాబాద్‌కు తరలించారు.

## నల్ల బెల్లం సరఫరా చేసే వ్యక్తి బైండోవర్

**బిజినేపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** వడ్డేమాన్ గ్రామానికి చెందిన అబ్బా నాగరాజు గత కొంతకాలంగా నాటు సార తయారీకి వివిధ తండాలకు నల్ల బెల్లం సరఫరా చేస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ జి .కళ్యాణ్ తెలిపారు.అబ్బ నాగరాజును గతంలో నల్ల బెల్లంను, నాటు సార తయారీకి సరఫరా చేస్తుండగా తహసిల్దార్ సయ్యద్ మునీరుద్దీన్ వద్ద బైండోవర్ చేసినట్లు వివరించారు. గత నెల మార్చి 9న తిరిగి నల్ల బెల్లం సరఫరా చేస్తూ తెలకపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేయడం జరిగిందని వివరించారు. బైండోవర్ ను ఉల్లంఘించి తీరు మార్చుకోకపోవడంపై తిరిగి బిజినేపల్లి తహసిల్దార్ సయ్యద్ మునీరుద్దీన్ ముందు బైండోవర్ చేసి జిల్లా ఆబ్కారీ అధికారిణి డి.గాయత్రీ ఆదేశానుసారం జిల్లా జైలుకు తరలించినట్లు వివరించారు.ఎక్సైజ్ ఎస్ఐ సతీష్ రెడ్డి , సిబ్బంది దయాకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 4వ జాతర పోస్టర్ విడుదల

**నారాయణపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న డా. బి.ఆర్. అంబేద్కర్ 4వ జాతరను విజయవంతం చేయాలని ఉట్కూరు మండల కేంద్రంలో పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాతర కమిటీ ప్రధాన కార్యదర్శి సందన్ కోటి హాజమ్మ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ, మహాత్మ జ్యోతిబాపూలే,అంబేద్కర్ ఆలోచన విధానమే భారత రాజ్యాంగానికి పునాది అని పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని చదవడం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలకు అత్యంత అవసరమని, సమాజంలో రాజకీయ చైతన్యం పెరగాలంటే శివాజీ, జ్యోతిభాపూలే, అంబేద్కర్ ఆలోచనలను అధ్యయనం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షుడు కొక్కు గౌతమ్, ఈశ్వరమ్మ, శ్రీనివాస్, ఉమా మహేశ్వరి, కనకప్ప, సుప్ప నరసప్ప, తిమ్మప్ప, లక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ నాయకులు అభిమన్యు రెడ్డి జన్మదిన వేడుకలు

**బాలానగర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** బాలానగర్ మండలంలోని పెద్దాయపల్లి చౌరస్తాలో గురువారం బిఆర్ఎస్ యువ నాయకులు చించోడు అభిమన్యు రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ నాయకులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పెద్దాయపల్లి చౌరస్తాకు చేరుకుని, అభిమన్యు రెడ్డితో భారీ కేక్ కట్ చేయించి, అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు శాలువాలతో సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమన్యు రెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆదివాసుల హక్కుల కోసం ఐక్య పోరాటం అవసరం: రాహుల్ గాంధీ

**నారాయణపేట జిల్లా ప్రతినిధిగా పాల్గొన్న అనిల్ నాయక్**

**మద్దూరు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన జాతీయ ఆదివాసి కాంగ్రెస్ సమావేశంలో నారాయణపేట జిల్లాకాంగ్రెస్‌పార్టీ ఆదివాసి విభాగం చైర్మన్ అనిల్ నాయక్ జిల్లా ప్రతినిధిగా పాల్గొన్నట్లు తెలిపారు.ఇందిరా భవన్‌లో నిర్వహించిన ఈ సమావేశానికి ప్రతిపక్షనాయకుడు రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆదివాసులు దేశపు మూలవాసులని, జల-జంగల్-జమీన్‌పై వారికి సంపూర్ణ హక్కులు ఉన్నాయని పేర్కొన్నట్లు తెలిపారు. ఈ హక్కుల పరిరక్షణ కోసం గ్రామ స్థాయి నుంచి దేశవ్యాప్తంగా ఐక్యంగా ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చినట్లు వివరించారు.సమావేశంలో అనిల్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఆదివాసులు ఎదుర్కొం టున్న సమస్యలను ప్రస్తావించినట్లు తెలిపారు. వాటి పరిష్కారా నికి ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. హక్కుల సాధన కోసం పోరాటాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డట్లు పేర్కొన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వచ్చిన ఆదివాసి కాంగ్రెస్ నాయకులు సమావేశంలో పాల్గొని, సమన్వయంతో ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

(మొదటి పేజీ తరువాయి)

ఏ ఒక్కగ్రామంలోనూ గ్రామ పంచాయతీ భవనం లేకుండా ఉండొద్దని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు మట్టి నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించి ఏ ప్రదేశంలో భూమి ఏ పంటకుఅనుకూలంగా ఉందో పరీక్షించి ఆ దిశగా రైతులు పంటలు వేసుకునేలాఅవగాహన కల్పించాలన్నారు.అదేవిధంగా రైతులకు పిఎం కిసాన్ సమాన్ నిధిపథకాన్ని లబ్ధినిచేకూర్చాలని ఆదేశించారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రజలకు పథకాల లబ్ధిని చేకూర్చాలని సూచించారు. అధికారులు ప్రభుత్వం నుంచి ఏవైనా నిధులు రావాల్సి ఉండి పెండింగ్లో ఉంటే కలెక్టర్ ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని తద్వారా తాముఆ నిధులను విడుదల చేపించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్మిక శాఖకు సంబంధించి శ్రమయోగి మాంధన్ యోజన అనే పథకాన్ని విస్తృతంగా ప్రమోట్ చేయాలని ఆదేశం చారు. కార్మికులు కొంత నెలవారి మొత్తాన్ని చెల్లించడం ద్వారా విశ్రాంత దశలోలబ్ధి పొందెందుకు అవకాశం ఉంటుందని, కాబట్టి ఈ పథకం గురించి కార్మికులకు బాగా తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. పీఎం శ్రీలో భాగంగా మంజూరు అయిన 21 పాఠశాలల్లో పెండింగ్లో ఉన్న వాటిని కూడా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో అధికారులు ప్రోటో కాల్ పాటించి ప్రజా ప్రతినిధులకు అందరికీ సమాచారం ఇవ్వాలని హెచ్చరిం చారు.ఎమ్మెల్యే మెగారెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని వనపర్తి నియోజకవర్గంలో ఆర్అండ్‌బి శాఖ పరిధిలో పెండింగ్లో ఉన్న రోడ్ల పనులను వేగంగాపూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం కావాల్సిన అటవీశాఖ అనుమతులు వేగంగా జారీఅయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వనపర్తి పట్టణంలో రోడ్ల విస్తరణ పనులను కూడా వేగవంతం చేయాలని ఆదేశించారు.జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీలో నిర్మిస్తున్న ఆసుపత్రి నిర్మాణం, పెబ్బేర్లో నిర్మిస్తున్న 30 పడకల ఆసుపత్రి నిర్మాణం వేగవంతం చేయాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ ధనలక్ష్మి, ఇత్తర అధికా రులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో లింగ నిర్ధారణ చట్టంపై కఠిన నిబంధనలు అమలు

(మొదటి పేజీ తరువాయి)

సెంటర్ల దరఖాస్తులను పరిశీలించి అనుమతులు ఇచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయికమిటీ సమావేశం ద్వారా వైద్య సేవల నాణ్యతను పెంపొందించడంతో పాటు, లింగ సమతుల్యతను కాపాడే దిశగా కఠిన చర్యలు కొనసాగుతాయని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్‌లాల్, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, నాగర్‌కర్నూల్ డిఎంహెచ్‌ఓ రవికుమార్ నాయక్, ఇండియన్ మెడికల్ కౌన్సిల్ జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ యం.చెన్నయ్య, ఎన్జీవోలక్ష్మణ రావు,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ భరత్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వేడి దృష్ట్యా జనగణన శిక్షణ వేళల్లో మార్పు

**ఉప్పునుంతల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** జిల్లాలో నిర్వహిస్తున్న జనగణన శిక్షణ కార్యక్రమంలో స్వల్ప మార్పులు చోటుచేసుకున్నాయి. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని శిక్షణ సమయాలను మార్చుతూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయాన్ని ఇంఛార్జ్ ఆఫీసర్ అద్దంకి సునీత వెల్లడించారు. ఇప్పటివరకు ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతున్న శిక్షణను, ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తి మేరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించాలని నిర్ణయించారు. వేడి ప్రభావాన్ని తగ్గిస్తూ శిక్షణను సమర్థవంతంగా నిర్వహించడమే లక్ష్యంగా ఈ మార్పులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో జరుగుతున్న మొదటి విడత రెండవ స్పెల్ శిక్షణ షెడ్యూల్‌లో ఈ మార్పులు అమల్లోకి రానున్నాయి. శిక్షణకు హాజరయ్యే సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లు సమయానికి హాజరై,షెడ్యూల్ ప్రకారం సిలబస్ పూర్తయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఇదిలా ఉండగా ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభమైన జనగణన శిక్షణ కార్యక్రమం మొత్తం నాలుగు విడతలుగా మే 5వ తేదీ వరకు కొనసాగనుంది. ఇప్పటికే అన్ని మండలాల్లో మొదటి విడత శిక్షణ విజయవంతంగా పూర్తయ్యింది. రెండవ విడత శిక్షణ ఈనెల23,24, 25 తేదీల్లో కొనసాగుతోంది. మూడవ విడత ఈనెల 27,28,29 తేదీల్లో నిర్వహించనుండగా,నాలుగో విడత మే 2వతేదీ నుండి ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో ఆయా మండలాల ఇంచార్జ్ ఆఫీసర్లు శిక్షణ కార్యక్రమం సజావుగా జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అధికారులు శిక్షణలో పాల్గొనే వారందరూ క్రమశిక్షణతో వ్యవహరించి, బాధ్యతాయుతంగా శిక్షణను పూర్తిచేయాలనికోరారు.జనగణన వంటికీలక కార్యక్రమం విజయవంతం కావాలంటే శిక్షణఅత్యంత ముఖ్యమని, అందరూ చురుకుగా పాల్గొని ప్రభుత్వానికి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## క్రీడా మహోత్సవ్..

**ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ ముగింపు వేడుకలకు భారీ ఏర్పాట్లు**

**ముఖ్యఅతిథిగా హాజరుకానున్న తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా**

**ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ**

**ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు**



**మహబూబ్‌నగర్ బ్యూరో ,ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** క్రీడా మహోత్సవ ముగింపు వేడుకలకు మహబూబ్‌నగర్ వేదిక కానుంది. మహబూబ్ నగర్ జిల్లా స్టేడియం గ్రౌండ్ వేదికగా శుక్రవారం జరగనున్న ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ ముగింపు వేడుకలకు భారీ ఏర్పాట్లు చేశారు. అట్టహాసంగా ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ (పిఎంఎస్‌కేఎమ్) ముగింపు వేడుకలు నిర్వహించనున్నారు. నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు. ప్రముఖ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ముగింపు వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ఈ మేరకు భారీ ఎత్తున ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రధానమంత్రి ఖేల్ సంసద్ మహోత్సవ్ ముగింపు వేడుకకు ముఖ్య అతిథిగా తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా హాజరుకానున్నారు. అదేవిధంగా గౌరవ అతిథులుగా తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు,బీజేపీ శాసన మండలి ఫ్లోర్ లీడర్ ఏవీఎన్ రెడ్డి కూడా హాజరుకానున్నారు. ప్రత్యేక అతిథులుగా ఇంటర్నేషనల్ విమెన్స్ క్రికెటర్స్ డైన డేవిడ్, గొంగడి త్రిష రెడ్డి, డబ్ల్యూ ఎల్ పి క్రికెట్ ప్లేయర్ త్రిష పూజిత హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఎల్ఈడి ప్రధాన వేదికతో పాటు స్క్రీన్ లో ఫ్లెక్సీలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు.

**ఏర్పాట్ల పరిశీలన:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రధానమంత్రి సంసాద్ కేల్ మహోత్సవ్ ముగింపు వేడుకలకు అంతా సిద్ధమైంది. మహబూబ్నగర్ పట్టణం అంతా ఫ్లెక్సీలు కటౌట్లు స్వాగత తోరణాలతో కళకళలాడుతున్నది. ఈ మేరకు ముగింపు వేడుక ఏర్పాట్లను గురువారం మహబూబ్ నగర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పిఎంఎస్‌కెఎం పార్లమెంట్ ఇంచార్జి ముచ్చర్లపల్లి జనార్ధన్ రెడ్డి, పిఎంఎస్‌కెఎం మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్ కిరణ్ కుమార్ రెడ్డి, మహబూబ్‌నగర్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముంగి నవీన్‌రెడ్డి, నరేష్ తదితరులు పరిశీలించారు.

## ఘనంగా భగీరథ మహర్షి జయంతి

**శ్రీరంగాపూర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో గురువారం భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఎంతో ఘనంగా పూల మాలలు వేసి నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీరంగా పురం మండల అధ్యక్షుడు నీరడీ ఆనంద్ సాగర్, ప్రధాన కార్యదర్శి చీర్ల శ్రీనివాసులు, కోశాధికారి గుంటి శివసాగర్ , మండల గ్రామ అధ్యక్షుడు కృష్ణ సాగర్, వనపర్తి జిల్లా సాగర సంగం ప్రచార కార్యదర్శి శివసాగర్ , మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, కాంగ్రెస్ శ్రీరంగాపురం మండల ఇన్‌చార్జి రెడ్డిచర్ల శ్రీహరి రాజు , శ్రీరంగాపురం మండల సర్పంచ్ మద్దిలేటి యాదవ్,ఉపసర్పంచ్ కళ్యాణికారి కాజా ,మేకల అశోక్ సాగర సంఘం పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లాభదాయక వ్యవసాయ వంగడాలను రూపొందించాలి

◆ **నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**బిజినేపల్లి, ఏప్రిల్23 ప్రభాతవార్త:** వాతావరణ మార్పుల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని వాటిని తట్టుకునే పంటలు, సాంకేతికతలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. దక్షిణ తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా సంఘ సమావేశం గురువారం పాలెంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయంలో రైతులకు లాభదాయక పంటల వైపుకు తరలించే విధంగా శాస్త్రవేత్తలు వ్యవసాయ వంగడాలను రూపొందించాలని కలెక్టర్ కోరారు. రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయవిస్తరణాధికారులు పరస్పరం సమన్వయం చేసుకుంటూ రైతుల సమస్యలకు సమయానుకూల పరిష్కారాలు కనుగొనాలని సూచించారు. ఆధునిక సాంకేతికత వినియోగంతో వ్యవసాయంలో మానవ శ్రమను తగ్గించుకోవడంతో పాటు, ఆరోగ్యానికి హాని కలిగించని పద్ధతులను అవలంబించాలని, పర్యావరణ పరిరక్షణకు అనుకూలమైన విధానాలను అనుసరించాలని కోరారు. రైతులు శాస్త్రవేత్తలు అందించే సలహాలు సూచనలను పాటిస్తూ తమ పంట పొలాల దిగుబడిని పెంచే విధంగా శాస్త్రీయ బద్ధంగా పంటల సాగుకు అనువైన పరిస్థితులను కల్పించుకోవాలని సూచించారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం సంచాలకులు డా.ఎల్.కృష్ణ దక్షిణ తెలంగాణ ప్రాంతం వ్యవసాయ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నదని తెలిపారు. గత సంవత్సరంలో వరి, వేరుశనగ, సెనగ వంటి పంటల్లో సాధించిన పురోగతిని వివరించారు. ముఖ్యంగా వరి పంటలో అభివృద్ధి చేసిన ఆర్ఎన్ఆర్ 25105, 31479 వంటి అధిక దిగుబడి, తక్కువ నూకశాతం కలిగిన వంగడాల గురించి వివరించారు.వేరుశనగలో నాణ్యమైన విత్తనాలప్రాధాన్యతను కూడా వివరించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు డా. బలరాం మాట్లాడుతూ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన వరి, అముదం పరిశోధన కేంద్రాలను అభినందించారు. చలి, ఎండలను తట్టుకునే పంట రకాల అభివృద్ధి, వరి ప్రత్యామ్నాయ పంటల విస్తరణ, వేరుశనగ, ఇతర పంటల విస్తీర్ణాన్ని పెంచడం వంటి అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని వివరించారు.నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి మరియు పంపిణీలో




పోస్టర్ విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్

విశ్వవిద్యాలయం చేస్తున్న కృషిని వివరించారు. యూరియా సమగ్ర వినియోగం, చిరుధాన్యాల ప్రోత్సాహం, అడవి పందులు, కోతుల వంటి జంతువుల వల్ల కలిగే నష్టాన్ని నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలను శాస్త్రవేత్తలు వివరించారు. వ్యవసాయ విస్తరణ సంచాలకులు మాట్లాడుతూ, డిజిటల్ వ్యవసాయం ప్రాధాన్యత పెరుగుతోందని, సామాజిక మాధ్యమాల ద్వారా రైతులకు సత్వర సమాచారం చేరవేయాలని సూచించారు. విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన రైతు విజ్ఞాన కేంద్రాలు తెలంగాణ వ్యవసాయ రంగంలో కొత్త మార్పులకు దారితీస్తాయని పేర్కొన్నారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు, రైతులు పాల్గొని భవిష్యత్ వ్యవసాయ ప్రణాళికలపై చర్చించారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం, సమగ్ర వ్యవసాయం, తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి వచ్చే పద్ధతుల అమలు,వరి పంటకు ప్రత్యా మ్నాయంగా ఇతర పంటలను ప్రోత్సహించడం వంటి అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. మెరుగైన వంగడాల అభివృద్ధి రైతుల ఆదా యాన్ని పెంచడంలో కీలకమని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో 200కి పైగా శాస్త్రవేత్తలు, వ్యవసాయ విశ్వవిద్యాలయ సంచాలకులు,12 జిల్లాల వ్యవసాయ అధికారులు, విస్తరణ శాస్త్రవేత్తలు, ఉద్యానవన శాఖ అధికారులు, నాబార్డ్ భారత వ్యవసాయ పరిశోధన మండలి ప్రతినిధులు పాల్గొన్నారు. 2026-27 సంవత్సరానికి సంబంధించి వ్యవసాయ ప్రణాళిక రూపకల్పనకు విలువైన సూచనలు, సలహాలు అందించారు. అంతేకాకుండా విశ్వవిద్యాలయ కార్యక్రమాలు రైతు స్థాయికి త్వరగా చేరేలా చర్యలు తీసుకోవాలని, కొత్తగా ఏర్పాటు చేసిన రైతు విజ్ఞాన కేంద్రాల ద్వారా రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందించాల్సిన అవసరం ఉందని వక్తలు సూచించారు. రైతుల శ్రేయస్సు కోసం చేపట్టిన కార్యక్రమాలు క్షేత్ర స్థాయికి వేగంగా చేరేలా సమన్వయం పెంచాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశం దక్షిణ తెలంగాణ వ్యవసాయ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలిచేలా పలు కీలక నిర్ణయాలనుతీసుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల అధికారులు రైతులు పాల్గొన్నారు.

## నేడు దిశ సమావేశం : జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాల అమలుపై సమీక్షి ంచేందుకు జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఈనెల 24వ తేదీ శుక్రవారం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మంది రంలో ఉదయం 10:30 గంటలకు జరగనున్న ఈ సమావేశానికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అధ్యక్షత వహించనున్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలవుతున్న పలు అభివృద్ధి పథకాల పురోగతిపై సమావేశంలో సమగ్రంగా చర్చించనున్నారు. ముఖ్యంగా గ్రామీణ అభివృద్ధి, విద్య, ఆరోగ్యం,గృహ నిర్మాణం, ఉపాధి హామీ, సామాజిక భద్రత, బ్యాంకింగ్ రంగాలకు సంబంధించిన పథకాల అమలుపై సమీక్ష జరగనుంది.అదేవిధంగా జిల్లాలో అమలవుతున్న పనులపురోగతి, ఎదురవుతున్న సమస్యలు,వాటి పరిష్కార మార్గాలపై ఎంపీ, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి చర్చించనున్నారు. పథకాల అమలులో పారదర్శకత, సమన్వయం పెంపొందించేందుకు అవసరమైన చర్యలను సూచించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హాజరుకానున్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించిన నివేదికలతో సకాలంలో సమావేశానికి హాజరు కావాలని కలెక్టర్ కోరారు.

# కఠోర దీక్షతో దేన్నైనా సాధించవచ్చు

● **నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

● **ఘనంగా భగీరథ జయంతి వేడుకలు**

**వనపర్తి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** కఠోరమైన దీక్షతో దివి నుంచి భువికి గంగను రప్పించిన మహనీయుడు శ్రీ భగీరథ మహర్షి అని నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి కొనియాడారు. గురువారం శ్రీ భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకొని స్థానికభగీరథ చౌరస్తాలో ఏర్పాటుచేసిన వేడుకలకు నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి ముఖ్యఅతిథిగా హాజరుకాగా, ఆయనతోపాటు స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీభగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఐడిఓసి ఆవరణలో జిల్లా బీసీసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భగీరథ మహర్షి జయంతి వేడుకలకు సైతం హాజరై పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపీమాట్లాడుతూ కఠోరమైనదీక్షతో దివినుంచి భువికి గంగను రప్పించిన మహనీయుడు శ్రీ భగీరథ మహర్షి అని కొనియాడారు. ఎవరైనా కష్టపడి పట్టుదలతో అనుకున్నది సాధిస్తే.. వారిని భగీరథునితో పోలుస్తారని, కఠోర శ్రమ చేసి దేన్నైనా సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశాడని కొనియా డుతారని తెలిపారు. ఎమ్మెల్యే మెగారెడ్డి మాట్లాడుతూ భగీరథ మహర్షి మహాజ్ఞాని అని, పరోపకారానికి, దీక్షకు, సహనానికి ప్రతిరూప మని ఎంత కష్టాన్నైనా లెక్క చేయకుండా అనుకున్నది సాధించే వారని అన్నారు. భగీరథ జయంతి సందర్భంగా సగరులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డిసిసిబి మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు,సగర సంఘం నాయకులు, కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మహర్షి భగీరథ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ మల్లురవి,ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

# బస్సు సేవలకు అడ్డంకులు సృష్టిస్తే కఠిన చర్యలు

● **ప్రజా రవాణా భద్రతకు కట్టుదిట్టం**

● **మహబూబ్‌నగర్ ఎస్పీ డి.జానకి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ఆర్టీసీ ఉద్యోగుల సమ్మె నేపథ్యంలో ప్రైవేట్ బస్సులు నడుపుతున్న డ్రైవర్లు ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. అవసరమైన భద్రతా చర్యలు పోలీసు శాఖ తరపున చేపట్టబడుతున్నాయని,డ్రైవర్లు నిరభ్యంతరంగా తమ విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలరవాణా సౌకర్యాన్ని నిరవధికంగా కొనసాగించేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టిందని వెల్లడించారు. ఆర్టీసీ బస్సులను ప్రైవేట్ వ్యక్తులు నడుపుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో బస్సుల ప్రయాణానికి ఎలాంటి అడ్డంకులు సృష్టించినా,మార్గమధ్యంలో బస్సులను ఆపినా, డ్రైవర్లపై దాడులకు పాల్పడినా అలాంటి చర్యలను చట్ట విరుద్ధంగా పరిగణించి సంబంధిత వ్యక్తులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజా రవాణా సేవలను భంగం కలిగించడం సహించబోమని స్పష్టం చేశారు. అదేవిధంగా ఉద్దేశపూర్వకంగా అల్లర్లు సృష్టించడం,ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆస్తులకు నష్టం కలిగించడం, అధికారులపై దాడులు చేయడం వంటి చర్యలకు పాల్పడిన వారిపై కూడా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, వదంతులు వ్యాప్తిచేసే వారిపై కూడా నిరంతరపర్యవేక్షణ కొనసాగుతోందని, అలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమ్మెలో పాల్గొనే కార్మికులు ప్రజలు పరస్పర గౌరవంతో వ్యవహరించి ఎలాంటి ఉద్రిక్తతలకు తావు లేకుండా చూడాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ప్రజల శాంతి భద్రతలను కాపాడటంలో పోలీస్ శాఖకు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద పరిస్థితులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.



మహబూబ్‌నగర్ జిల్లా బస్టాండ్‌లో పరిస్థితిని పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పీ

# ఘనంగా అభిమన్యురెడ్డి జన్మదిన వేడుకలు

**రాజాపూర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** భారత రాష్ట్ర సమితి జడ్చర్ల నియోజకవర్గ యువ నాయకులు చింోడు అభిమన్యు రెడ్డి జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం రాజాపూర్ మండలం కేంద్రంతో పాటు బాలానగర్ మండలం, నవాబుపేట మండలాల్లో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో అభిమన్యు రెడ్డికి అడుగడుగునా జన నీరాజనం లభించింది. ముందుగా బాలానగర్ మండలం పెద్దయ్యపల్లి నుంచి ప్రారంభమైన జన్మదిన వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమన్యు రెడ్డి యువసేన సభ్యులు, ఆయన అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి కేకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.రాజాపూర్ మండల కేంద్రానికి చేరుకున్న అభిమన్యు రెడ్డికి ఎస్బిఐ బ్యాంక్ ఆవరణలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో అభిమన్యు యువసేన నాయకులు రాఘవాపూర్ చిరంజీవి భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అభిమన్యు యువసేన రాజాపూర్ మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి పలువురికి తినిపించారు. రాజాపూర్ లో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో రాజాపూర్ గ్రామ ప్రథమ పౌరులు కావలి రామకృష్ణ, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీలు అన్మగల్ల నర్సింలు, సుశీల రమేష్ నాయక్, మాజీ జెడ్పిటిసి సభ్యులు మోహన్ నాయక్ , రాజాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కొప్పెరి బచ్చిరెడ్డి, ఉప సర్పంచ్ రేష్మ నజీమ్ బేగ్, పలు గ్రామాల సర్పంచులు బీఆర్ఎస్ నాయకులు, అభిమన్యు యువసేన సభ్యులు కేకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కుచర్కల్ గ్రామంలో సర్పంచ్ గంగాపురి వెంకటయ్య గౌడ్ ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి పలువురికి తినిపించారు. అనంతరం తిరుమలాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ బంగారి సంతోష వెంకటేష్ ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి పలువురి నాయకులకు తినిపించారు. అక్కడినుండి దొండ్లపల్లి గ్రామ స్టేజి వద్దకు చేరుకోగానే అభిమన్యు రెడ్డి వీరాభిమాని చొక్కంపేట మంచాల మల్లేష్ భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడే మంచాల మల్లేష్ ఏర్పాటుచేసిన కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించారు.



అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న అభిమన్యురెడ్డి

## కొండూరులో ఎన్ఆర్ఈజీఎస్ నూతన పనులకు శ్రీకారం

**కొల్లాపూర్,ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం వందరోజుల పనుల కార్యక్రమంలో భాగంగా కొండూరు గ్రామంలో నూతన పనులను గ్రామ సర్పంచ్ కేతూరి ధర్మతేజ గ్రామ పెద్దలతో కలిసి పూజ కార్యక్రమం నిర్వహించి కొత్తకుంట పూడికతీత పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా ప్రతి అర్హులైన వారికి ఉపాధి అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామాభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగించడంలో ప్రజల సహకారం కీలకమని అన్నారు. ప్రస్తుత ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కార్మికులు ఉదయం వేళలో ప్రభుత్వం కేటాయించిన సమయాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పనులు నిర్వహించాలని త్రాగునీరు, విశ్రాంతి వంటి అంశాలపై కూడా జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు. అదేవిధంగా పనుల నాణ్యత, సమయపాలన, బాధ్యతతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లపోతుల గోపాల్, గ్రామ పెద్దలు పెద్ద కృష్ణరావు,గ్రామ ఉపసర్పంచ్ వడ్డేమాన్ రాముడు, వార్డు మెంబర్లు రెడ్డి నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రాముడు, ఖలీల్, రెడ్డి సూగూరి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



నిర్మానుష్యంగా మక్తల్ బస్టాండ్

## ఆర్టీసీ సమ్మెతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

**బస్సులు లేక వెలవెలబోయిన మక్తల్ బస్టాండ్**

**మక్తల్ టౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** మక్తల్ బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్టీసీ సమ్మె కారణంగా ప్రయాణికులు మహబూబ్‌నగర్, హైద్రాబాద్ రాయిచూర్ పరివాహక ప్రాంతాలకు వెళ్లాలనుకున్నవారు కర్ణాటక బస్సులపై ప్రయాణం చేస్తున్నారు.మక్తల్ పరిసర ప్రాంతాలైన పల్లెలనుంచి వచ్చిన గ్రామస్తులు బస్సులు లేవని తెలుసుకొని కొందరు తిరిగి వారి గ్రామాలకు వెళ్లడం చోటుచేసుకుంది.మరికొందరు అత్యవసరపరిస్థితులు ఉండడంతో ప్రైవేటు వాహనాలపై ఆధారపడి ప్రాయాణాలను కొనసాగిస్తున్నారు. ప్రయాణికులతో ప్రాయాణ ప్రాంగణంప్రైవేటు వాహనాలకు స్వేచ్ఛగా వారి రాకపోకలు కొనసాగిస్తున్నారు.అసలే ఎండాకాలం కావడంతో నారాయణపేట వెళ్లే ప్రయాణకులకు పూర్తిగా జీపులపై వెళ్లే పరిస్థితి దాపురించింది. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ సమ్మె కొనసాగుతుండడంతో గత్యంతరం లేక ప్రయాణికులు ప్రైవేటు వాహనాలపై ప్రయాణిస్తున్నారు.

## మూడు రోజులపాటు నీటి సరఫరా నిలిపివేత

**దామరగిద్ద, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** కడ పనులలో భాగంగా పైపుల మార్పిడి చేపట్టడం వల్ల దామరగిద్ద మండలంలోనీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. వత్తుగుండ్ల, కంసాన్‌పల్లి, బొమ్మన్‌పాడు గ్రామాల సమీపంలో ఉన్న 500 మి.మీ, 350 మి.మీ డక్టైల్ ఐరన్ పైపుల మార్పిడి పనులు అత్యవసరంగా చేపడుతున్నట్లు వెల్లడించారు.ఈ పనుల కారణంగా దామరగిద్ద మండలంలోని 38 గ్రామాల్లో ఏప్రిల్ 24 ఉదయం 8 గంటల నుండి ఏప్రిల్ 27 ఉదయం8గంటల వరకు నీటి సరఫరా పూర్తిగా నిలిపివేయబడుతుంది. పనులు పూర్తయిన వెంటనే నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని అధికారులు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ప్రజలు అవసరమైన తాగునీటిని ముందుగానే నిల్వ చేసుకోవాలని సూచించారు .తాత్కాలిక అసౌకర్యానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## మంత్రోనిపల్లిలో రేషన్ సబ్ సెంటర్ ప్రారంభం

**ధన్వాడ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** ధన్వాడ మండలంలోని మంత్రోని పల్లి గ్రామంలో రేషన్ షాప్ లేకపోవడంతో గ్రామస్తులు గతంలో రెండు కిలోమీటర్లు నడుచుకుంటూ గున్ముక్ల గ్రామానికి వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకునేవారు. ఈ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది.ఈ సమస్యను గ్రామ సర్పంచ్ రవికుమార్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగాఅధికారులు స్పందించి అక్కడ సబ్‌సెంటర్ ఏర్పాటు చేయించడం జరిగింది. ఈ సెంటర్ ని గ్రామ సర్పంచ్ రవికుమార్ తో పాటుగా రేషన్ డీలర్ గురువారం మంత్రోని పల్లిలో రేషన్ సబ్ సెంటర్‌నుప్రారంభించారు.దీంతో గ్రామప్రజలకు పెద్ద ఊరట లభించింది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రేషన్ షాప్ ప్రారంభం కావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంజనేయులు, వార్డ్ మెంబర్‌రవి, గ్రామస్తులు ఉస్సు కిష్టప్ప, లక్షయ్య, తిరుపతి రవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు నారాయణపేటలో విద్యుత్ అంతరాయం

**నారాయణపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం ఉదయం 6 గం.ల నుండి 11 గం.ల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండనున్నట్లు పట్టణ ఏఈ మహేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని సివిల్1,చిల్డ్రన్ హాస్పిటల్, యాదగిరి రోడ్ ఫీడర్, సత్యసాయి ఫీడర్, విఐపి ఫీడర్ పరిధిలో మరమ్మత్తు పనులుచేపడుతున్నందున ఈ అంతరాయం ఏర్పడుతుందని ఆయన వెల్లడించారు.ఈ నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు, వ్యాపార సముదాయ యజమానులు సహకరించాలని ఆయన కోరారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**కొల్లాపూర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** గత కొన్ని సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలను ఆర్టీసీ కార్మిక సంఘాలతో చర్చించి తక్షణమే పరిష్కరించి సమ్మె ను విరమింప చేసే ఆలోచన చేయాలని సిపిఎం పార్టీ కొల్లాపూర్ మండల కార్యదర్శి బి శివ వర్మ ,ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో కార్యదర్శి ఎం.మధుసూదన్, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఎం డి సలీం, డిమాండ్ చేశారు.గురువారం కొల్లాపూర్ డిపోలో జరుగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపి బస్టాండ్ చౌరస్తాలో జరిగిన ధర్నాలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని ఆర్టీసీలో గత పది సంవత్సరాల కిందఉన్న వేతనాలు తీసుకుంటున్నారని, 2021, 2025 వేతన సవరణ చేయకపోవడం వల్ల ఆర్థికంగా అతలాకుతలం అవుతున్నారని ఉద్యోగ భద్రత ఊసే లేకుండా పోయిందని ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేదిశగా చర్చలు జరిపి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఆర్టీసీ కార్మికులు మా బ్రాండ్ అంబాసిడర్‌లు అన్న ముఖ్యమంత్రి. కార్మికుల సమస్యలపై ఎందుకు నోరు మెదపడం లేదో తెలపాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఎం.డి సలీం, నాయకులు మల్లేష్, రాజు, రామకృష్ణ, ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో సెక్రటరీ మధుసూదన్, ఆర్టీసీ జేఏసీ నాయకులు మద్దిలేటి, నరసింహ, అంబయ్య, సూర్యనారాయణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.